

కాకినాడ జిల్లా క్రీడామైదానం వద్ద ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ కోసం ఏర్పాటు చేసిన బారికేడ్లు

నేటి నుంచి ఆర్మీ ర్యాలీ

12 జిల్లాల నుంచి 15 వేల మంది కాకినాడ రాక

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

కాకినాడ జిల్లాలో సోమవారం అర్ధరాత్రి నుంచి 20వ తేదీ వరకు జరిగే ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. శ్రీకాకుళం జిల్లా నుంచి ఎన్టీఆర్ జిల్లా వరకు 12 జిల్లాల నుంచి అభ్య ర్థులు ఈ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొననున్నారు. ఇప్పటికే ఆర్మీ ఎంపిక పరీక్ష రాసి ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఇక్కడ దేహదారుఢ్య పరీక్ష, 1.6 కి.మీ రన్, మెడికల్ అండ్ ఫిట్‌నెస్ టెస్టులు, లాంగ్‌జంప్, పుల్ అప్స్, నైన్ ఫీట్ డిచ్ అండ్ జిగ్‌జాగ్ ఇలా ఎంపిక ప్రక్రియకు సంబంధించిన అనేక రకాల ఈవెంట్లు జరగనున్నాయి. రోజుకు 600 నుంచి 800 మంది రిక్రూట్‌మెంట్‌లో పాల్గొంటారు. అభ్యర్థులకు ముందుగా నెంబర్లు కేటాయించి, వందమంది చొప్పున 1.6 కి.మీ రన్నింగ్ పరీక్ష, అనంతరం మెడికల్ పరీక్షలు నిర్వహిస్తారు.20 రోజులపాటు జరిగే రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో 15 వేల మంది పాల్గొనే అవకాశం ఉంది. ఆర్మీ అభ్యర్థులకు స్పోర్ట్స్ అథారిటీ ఆవరణలోనే వసతి కల్పించనున్నారు. తొలి రోజు 5వ తేదీ అంటే 4వ తేదీ సోమవారం అర్ధరాత్రి నుంచి ప్రారంభయ్యే ర్యాలీలో తొలి రోజు 600 మంది పాల్గొననున్నారు. రెండో రోజు ఆరో తేదీ (ఐదో తేదీ అర్ధరాత్రి) మరో 671 మంది, 7,8,9 తేదీల్లో వరుసగా మూడు రోజుల్లో రోజుకు 800 మంది చొప్పున అభ్యర్థులు ర్యాలీలో పాల్గొంటారు. 10వ తేదీన విరామం. 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు రోజుకు 800 మంది పాల్గొంటారు. 15వ తేదీ స్వాతంత్ర్యం దినోత్సవం రోజున సెలవు ప్రకటించారు. 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఈ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ జరగనుంది. 20న రెస్ట్ డేతో మొత్తం ఎంపిక ప్రక్రియ పూర్తవుతుంది.

జిల్లాల వారీగా ర్యాలీ షెడ్యూల్ ఇలా..

ఆగస్టు 5వ తేదీ :	అల్లూరిజిల్లా, అనకాపల్లి, తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్
ఆగస్టు 6, 7, 8 :	అనకాపల్లి
ఆగస్టు 7 :	యానాం
ఆగస్టు 8, 9 :	పార్వతీపురం
ఆగస్టు 9, 11 :	విశాఖపట్నం
ఆగస్టు 11, 12, 13, 14, 16 :	శ్రీకాకుళం
ఆగస్టు 16, 17, 18, 19 :	విజయనగరం
ఆగస్టు 19 :	కాకినాడ జిల్లా

తల్లీ..ఇద్దరు కుమార్తెల హత్య 7
సామర్లకోటలో దారుణం

నేటి నుంచి వాడపల్లిలో పవిత్రోత్సవాలు 7
మూడు రోజుల నిర్వహణ



వెంకన్నా.. మా మొర ఆలకించవా?

- సామాన్య భక్తులకు స్వామి దర్శనం భారమే
- మండుటెండలో క్యూలైన్లలో గంటల తరబడి
- ప్రతిపాదనలు పంపినా పడని ఆమోదం
- వసతిగృహాలు, డార్మిటరీ లేక భక్తుల అగచాట్లు



గోదావరి పుష్కరఘాట్‌నుంచి స్వామి దర్శనం కోసం ఎండలో బారులుతీరిన భక్తులు

ఆత్రేయపురం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): రద్దీ.. రద్దీ.. కోనసీమ వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యం రద్దీయే. ప్రతి శనివారం అంచనాలకు మించి భక్తులు స్వామిని దర్శించుకుంటున్నారు. ఆంధ్ర, తెలంగాణాతోపాటు తమిళనాడు, కర్ణాటక, ఒడిశా తదితర ప్రాంతాలనుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి ఏడు వారాలు, ఏడు ప్రదక్షణలు నిర్వహిస్తున్నారు. విమానాలు, రైళ్లు, కార్లతోపాటు రాష్ట్రంలో వివిధ డిపోలనుంచి ఆర్టీసీబస్సులను ఏర్పాటుచేశారు. దీంతో ప్రతిశనివారం 50వేలనుంచి 70వేలమంది భక్తులు తరలివస్తున్నట్లు అంచనా. ఈ ఆలయం గ్రేడ్-2స్థాయినుంచి డీసీ హోదాకు చేరుకుంది. వార్షికాదాయం రూ.30కోట్లు పైబడి వస్తున్నా భక్తులకు కష్టాలు తప్పట్లేదు.

ఎండలో తిప్పలు

ఆలయంలో రూ.50 టిక్కెట్టు తీసుకున్న భక్తులు స్వామిదర్శనానికి గోదావరి పుష్కరఘాట్ నుంచి ఆలయంవరకూ మండుటెండలో క్యూలైన్లలో వేచిఉంటున్నారు. రూ.200 దర్శనం, ఉచిత దర్శనం, వేదాశీ ర్వచనం చేసుకునే భక్తులు 2నుంచి 4గంటలవరకూ వేచి ఉంటున్నారు. కాలినడకన స్వామి సన్నిధికి చేరుకునే భక్తులు ఆరు బయటే నిద్రిస్తున్నారు. క్యూకాంప్లెక్స్‌లు, కంపార్ట్‌మెంట్లతో పాటు వసతిగృహాలు, డార్మిటరీ నిర్మించాలి.

ప్రముఖులకే సుప్రభాతం

సుప్రభాత సేవా టిక్కెట్లు ప్రముఖులకే అందిస్తున్నారన్న వాదన వినిపిస్తోంది. రూ.400 టికెట్ చొప్పున 100మందికి మాత్రమే అవకాశం కల్పిస్తున్నారు. ఆన్‌లైన్‌లో సేవలు లేకపోవడంతో ప్రముఖులు,నేతల సిఫార్సులున్న వారికే టిక్కెట్లు ఇస్తున్నారనే విమర్శ ఉంది. పాలకులు తమకు కావాల్సిన వారిని గుడిలో అవుట్‌సోర్సింగ్‌పద్ధతిలో నియమించుకున్నారు. వారంతా బాధ్యతగా ఉండట్లేదన్న ఆరోపణలున్నాయి.

ముందు సాగని పనులు

ఎమ్మెల్యే సత్యానందరావు తరచూ క్షేత్రంలో అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ చేపట్టాల్సినపనులపై డీసీ సూర్యచక్రధరావు ప్రతిపాదనలు రూపొందించారు.దేవదాయశాఖ ఇంజనీరింగ్ అధికారుల అంచనాల రూపకల్పనలో అలసత్వం, కమిషనరేట్‌లో ప్రతిపాదన ఫైళ్లు కదలక పనులు ముందుకు సాగడంలేదు.

పార్కింగ్ లేక ట్రాఫిక్ కష్టాలు

తిరువీధుల్లో చెప్పులు కుప్పలుగానే ఉంటున్నాయి. శునకాల బెడద కూడా ఉండడంతో భక్తులు ఆవేదన చెందుతున్నారు. పార్కింగ్ స్థలం సరిపోకపోవడంతో కార్లు, బైకులు ఎక్కడపడితే అక్కడ పెట్టి వెళ్లిపోవడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఆర్‌అండ్‌బీ రోడ్డు చెంతనే పార్కింగ్‌కోసం కేటాయించిన భూములను త్వరగా వినియోగంలోకి తీసుకువస్తే ట్రాఫిక్ కష్టాలు తీరతాయి. రోడ్ల మీదే చిరువ్యాపారాల విస్తరణతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



రోడ్డుకు ఇరువైపులా వాహనాలు పార్కింగ్

కేంద్ర ప్రభుత్వ స్కీమ్‌కు దరఖాస్తు చేశాం
-బండారు సత్యానందరావు, కొత్తపేట ఎమ్మెల్యే

ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాం. మాస్టర్‌ప్లాన్‌తో కేంద్ర ప్రభుత్వ ప్రసాద స్కీమ్‌కు దరఖాస్తుచేశాం. సీఎం చంద్రబాబు ఆలయ అభివృద్ధిపై దృష్టిపెట్టారు. త్వరలోనే పాలక మండలిని నియమించి సమస్యల పరిష్కారానికి కృషి చేసి భక్తులకు మెరుగైన సేవలు అందించే కార్యక్రమం నిర్వహించాం.



రెడీ ఎస్సీ!

15లోపు మెగా డీఎస్సీ ఫలితాలు

- ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ
- అభ్యర్థుల ఎదురుచూపులు
- ఉమ్మడి జిల్లా పోస్టులు 1241
- పరీక్షకు 38,617 మంది హాజరు
- ఒక్కో పోస్టుకు 50 మంది పోటీ
- 16 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన
- నెలాఖరుకు టీచర్లకు శిక్షణ
- కల నెరవేర్చిన కూటమి ప్రభుత్వం
- గత వైసీపీ ఐదేళ్లు మాటలే
- మరో హామీ నెరవేర్చినట్టే

లక్షలాది మంది నిరుద్యోగులకు టీచర్ ఉద్యోగం ఒక కల..గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వంలో ఊరించి ఉసూరుమనిపించి ఆ కలకు బ్రేకులు వేసింది..అయితే తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే డీఎస్సీ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారు.. అనుకున్నట్టుగానే నోటిఫికేషన్ విడుదల చేశారు.. పరీక్షలు నిర్వహించారు.. మరో 13 రోజుల్లో ఫలితాలు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు.. ఈ నేపథ్యంలో అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.. అప్పుడే ఫలితాలకు ఎదురుచూపులు ఆరంభమయ్యాయి.. 1241 పోస్టులకు 60 వేల మంది క్యూలో ఉన్నారు.. ఎవరిని అదృష్టం వరిస్తుందో చూడాలి..

(కాకినాడ - ఆంధ్రజ్యోతి)

కూటమి ప్రభుత్వం వచ్చింది..యువత కల తీరుస్తోంది..ఎన్నేళ్ల కలలనో తీరుస్తోంది. ప్రభుత్వ కొలువులు ప్రకటనలు విడుదల చేస్తూ అభ్యర్థుల ఎంపిక చేపడుతోంది. దీనిలో భాగంగానే గురువారం పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలను విడుదల చేసిన కూటమి సర్కారు డీఎస్సీ అభ్యర్థులకు తీపి కబురు చెప్పింది. ఫలితాల కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న వారికి శుభవార్త వినిపించింది. ఈ నెల ఒకటో తేదీన కీ విడుదల చేసిన విద్యాశాఖ ఈ నెల 15లోపు మెగా డీఎస్సీ-2025 ఫలితాలను విడుదల చేస్తామని విద్యాశాఖ ప్రకటించింది. దీంతో డీఎస్సీ అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే కీ పరిశీలనతో ఓ నిర్ణయానికి వచ్చిన అభ్యర్థులు ఫలితాలకు ఎదురుచూస్తున్నారు. 16 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన,నెలాఖరుకు కొత్త టీచర్ల పోస్టింగ్‌లు, శిక్షణ అన్నీ చకచకా జరగనున్నాయి.

63,004 దరఖాస్తులు..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా డీఎస్సీకి ఎక్కువ మంది దరఖాస్తు చేశారు. అన్ని మేనేజ్‌మెంట్లకు కలిపి 1241 పోస్టులు ఉండగా63,004 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో పోస్టుకు సగటున 50 దరఖాస్తులు రావడంతో అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. అయితే ఈ సారి పురుషుల కన్నా మహిళలే దరఖాస్తు నమోదు లో ముందున్నారు.కేటగిరీల వారీగా ఓసీ-5120, బీసీ-ఏ 2810, బీసీ-బీ 6991, బీసీ-సీ 554, బీసీ-డి 3636, బీసీ-ఈ 568, ఎస్సీ గ్రేడ్-1 87, ఎస్సీ గ్రేడ్-2 2572, ఎస్సీ గ్రేడ్-3 10,066,ఎస్టీ 6,213, ఈడబ్ల్యూఎస్ 3,782,దివ్యాంగుల కేటగిరీ నుంచి వీహెచ్ 159, హెచ్‌హెచ్ 36, ఓహెచ్ 847, ఎంఐ ఆరుగురు దరఖాస్తు చేసుకున్నారు.

1241 ఉపాధ్యాయ పోస్టులు

ఉమ్మడి జిల్లాలో 1241 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. స్కూల్ అసిస్టెంట్ 608, పీఈటీలు 210, ఎస్జీటీ 423 పోస్టులు ఉన్నాయి.స్కూల్ అసిస్టెంట్ పోస్టులు తెలుగు 65, హిందీ 78,ఆంగ్లం 95, గణితం 64, ఫిజికల్ సైన్స్ 71, బయోలాజికల్ సైన్స్ 103, సోషల్ 132, వ్యాయామవిద్య 210 ఉద్యోగాలతో పాటు సెకండరీ గ్రేడ్ టీచర్ల ఉద్యోగాలు ఉన్నాయి. ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమానికి సంబంధించి ఫిజికల్ సైన్స్ 3, బయోలాజికల్ సైన్స్ 4, స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ విద్య 1, ఎస్జీటీలు 104 మొత్తం 112 ఉద్యోగాలు భర్తీ చేయనున్నారు. ప్రత్యేక విద్యకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 13 టీజీటీలు, 3 పీఈటీలు, 15 ఎస్జీటీలతో కలిపి 31 పోస్టులు ఉన్నాయి. జోన్-2 (ఉమ్మడి తూర్పు, పశ్చిమ, కృష్ణా)కు సంబంధించి ఏపీ ఆర్ఎస్, ఏపీఎంఎస్, ఏపీఎస్‌డబ్ల్యూ, బీసీ, సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించి పీజీటీ 49, టీజీటీ 272, పీడీ 3, పీఈటీ 24తో కలిపి మొత్తం 348 ఉద్యోగాలు భర్తీ చేయనున్నారు.

నాడు ఊరించి.. ఉసూరుమనిపించి..

గత వైసీపీ సర్కారు నిరుద్యోగులను నట్టేట ముంచింది. ఉద్యోగాల పేరుతో ఊరించి ఆ ఐదేళ్లూ ఉసూరుమనిపించింది. ముఖ్యంగా మెగా డీఎస్సీ అంటూ దగా చేసింది. ఆ ఐదేళ్ల ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయలేదు. దీంతో ఎంతో మంది అభ్యర్థులు తీవ్ర నిరాశకు గురయ్యారు.ఆ ప్రభావం వైసీపీ ఓటమిపైనా పడింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే..ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ ప్రకటించింది.ఈ నెలాఖరుకు ఉపాధ్యాయ పోస్టుల భర్తీని పూర్తి చేయనుంది.



దోబూచులాట!

- స్వల్పంగా తగ్గిన కొబ్బరి ధరలు
- గతంలో రూ.23వేల పైబడి.. ఇప్పుడు రూ.18వేలకు తగ్గుదల
- ఇతర రాష్ట్రాలకు తగ్గిన ఎగుమతులు
- వినాయక చవితికి పెరిగే అవకాశం

అంబాజీపేట, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): కొబ్బరి ధరలు హెచ్చు.. తగ్గులతో రైతులు అయోమయంలో పడుతున్నారు. ధరల దోబూచులాటతో సతమతమవుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల రికార్డుస్థాయిలో కొబ్బరి ధరలు పెరిగాయి. దీంతో ఇటు రైతులు, వ్యాపారులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. మూడు నెలలకోసారి తీసే దింపును కొబ్బరి ధరలు పెరగడంతో రెండు నెలలకు, 45 రోజులకు కొబ్బరి తీసి కాయలను విక్రయించుకున్నారు. కొబ్బరి ధరలు పెరగడంతో కొబ్బరి తోటలను రైతులు శుభ్రం చేయించి ఎరువులు, పురుగుల మందులను పిచికారీ చేయించి పశువుల పెంటను కొబ్బరితోటలకు వేశారు. ఇతర రాష్ట్రాల్లో అధిక వర్షాలు, శ్రావణమాసం, రాఖీపౌర్ణమికి ఆర్డర్లు ముగియడంతో కొబ్బరి ధరలు స్వలంగా తగ్గుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఈ నెలాఖరు నాటికి జరిగే వినాయక చవితికి ధరలు పెరిగే అవకాశాలు ఉండవచ్చునని వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పచ్చికాయల ధరలు తగ్గుదల

గతంలో ఎన్నడూలేని విధంగా రికార్డుస్థాయిలో పెరిగిన పచ్చికాయల ధరలు నేడు స్వల్పంగా తగ్గుదల ప్రారంభించాయి. గతంలో రూ.23 వేలు పైబడి పలికిన కొబ్బరి ధరలు ప్రస్తుతం రూ.18వేలనుంచి రూ.19వేలకు తగ్గాయి. కొబ్బరి ధరలు అధికంగా ఉండడం ఎగుమతులు తగ్గడానికి కారణమని వ్యాపారులు చెబుతున్నారు. తమిళనాడులో కొబ్బరి పంట పెరుగుతుండడం ఇది ఒక కారణంగా భావిస్తున్నారు. ఇతర రాష్ట్రాలనుంచి సరైన ఆర్డర్లు లేక ఎగుమతులు మందగించాయి. ప్రస్తుతం ఉభయగోదావరి జిల్లాల నుంచి రోజూ 40 నుంచి 50 లారీలు మాత్రమే ఎగుమతి అవుతున్నాయి. మహారాష్ట్ర, బీహార్ రాష్ట్రాలకు మాత్రమే అధికంగా ఈ కొబ్బరి ఎగుమతులు సాగుతున్నాయి. త్వరలో జరిగే వినాయక చవితికి ఎగుమతులు ఊపందుకుంటున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. నూనె ధరలు ప్రస్తుతం తగ్గుతున్నాయి. ఇతరరాష్ట్రాలు, జాతీయ మార్కెట్‌లో ధరల పతనంతో కొబ్బరినూనె ఎగుమతులు తగ్గినట్టు వ్యాపారులు తెలిపారు.



కోనసీమలో కొబ్బరి ఎగుమతులు

ప్రస్తుతం కొబ్బరి మార్కెట్‌ధరలుఇలాఉన్నాయి. కొత్తకొబ్బరి(క్వింటాల్) 23,000, కొత్తకొబ్బరి(రెండోరకం),కురిడీకొబ్బరి(పాతవి) గండేరా(వెయ్యి) 30,000, గటగట(వెయ్యి) 27,000, కురిడీ కొబ్బరి(కొత్తవి) గండేరా(వెయ్యి) 27,000,గటగట(వెయ్యి)23,000,నీటి కాయపాత(ముక్కుడు)(వెయ్యి)19000,కొత్త(పచ్చి) 18,000గాఉన్నాయి.

నాయకత్వ లక్షణం ఆవశ్యకం

- నైపుణ్యాభివృద్ధికి హెచ్‌ఎంలకు శిక్షణ
- 250మంది చొప్పున రెసిడెన్షియల్ ట్రైనింగ్
- 4 నుంచి 7 వరకు మూడో విడత శిక్షణ

కాట్రేనికోన, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాల పెంపునకు పలు రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రభుత్వం ఉపాధ్యాయుల్లో నాయకత్వ లక్షణాలను పెంచేందుకు శిక్షణ ఇస్తోంది. 21వ శతాబ్దపు నాయకత్వ నైపుణ్యాలను మెరుగు పరచడానికి ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది. సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్(సాల్ట్)లో భాగంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నాయకత్వ లక్షణాలు అభివృద్ధికి నాలుగురోజులపాటు రెసిడెన్షియల్ విధానంలో శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటికే రెండు బ్యాచ్‌ల్లో శిక్షణ ఇవ్వగా ఈనెల 4 నుంచి 7 వరకు మూడోవిడత శిక్షణ ప్రారంభం కానుంది.

12 నాయకత్వ నైపుణ్యాలు

2026 నాటికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాయకత్వ సామర్థ్యాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన శిక్షణ అందించడంలో రాష్ట్ర విద్యాశాఖ కృషి చేస్తోంది. స్వీయ అవగాహన, స్వీయ నిర్వహణ, పాఠ్యాంశాల బోధన నిర్వహణ, అభ్యాస సంస్కృతిని ప్రోత్సహించడం, డేటా ఆధారిత దిశలు, పాఠశాల వనరుల నిర్వహణ, ఆర్థిక వనరుల నిర్వహణ, కమ్యూనికేషన్ ప్రభావం వంటి అంశాల్లో శిక్షణఇస్తారు. పాఠశాల భద్రత, వాతావరణ మార్పు అంశాలపై అవగాహన కల్పిస్తారు. విపత్తు సమయాల్లో నిర్వహణ, పాఠశాల భద్రత అంశాల్లో ప్రధానంగా శిక్షణ ఉంటుంది.


సీ మార్ట్ పర్యవేక్షణలో..

స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ అండ్ ట్రైనింగ్(సీమార్ట్) పర్యవేక్షణలో ప్రధానోపాధ్యాయులకు రెసిడెన్షియల్, నాన్‌రెసిడెన్షియల్ విధానంలో శిక్షణ ఇస్తున్నారు. జిల్లాలవారీగా ఇస్తున్న శిక్షణలోభాగంగా కోనసీమ జిల్లాకు సంబంధించి కాట్రేనికోన మండలం చెయ్యేరు శ్రీనివాసా ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ ఇస్తున్నారు. గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణలో భాగంగా ఇప్పటికే రెండు విడతలు శిక్షణ పూర్తిచేశారు. రెండు విడతల్లో 510మంది హెచ్‌ఎంలకు శిక్షణ ఇవ్వగా మూడో విడతలో 250 మంది శిక్షణ పొందనున్నారు.

నాయకత్వ పెంపుదల సూచీ అభివృద్ధి

ట్రైనింగ్‌లో ప్రతిరోజూ ముందు ప్రీ టెస్టు, అనంతరం పోస్టు టెస్టును నిర్వహించి హెచ్‌ఎంల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటారు. రెసిడెన్షియల్ ట్రైనింగ్‌లో భాగంగా ప్రధానోపాధ్యాయులకు ఉదయం 5.30గంటల నుంచి రాత్రి వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తారు. వారికి అవసరమైన శిక్షణతోపాటు మానసిక ఉల్లాసానికి అవసరమైన ఆటలు, పాటలు, యోగా, ధ్యానం తదితర అంశాల్లో కూడా ప్రవేశం కల్పిస్తారు. వారిలో నాయకత్వ పెంపుదల సూచీని అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తున్నారు. శిక్షణ శిబిరం కోర్సు కోఆర్డినేటర్‌గా సమగ్రశిక్ష ఏఎంవో పి.రాంబాబు వ్యవహరిస్తున్నారు.

దిశా నిర్దేశం చేసేందుకు..
-డాక్టర్ షేక్ సలీంబాషా, డీఈవో



ప్రధానోపాధ్యాయుడే పాఠశాలకు నాయకుడు. నాయకత్వం సమర్థవంతంగా ఉంటేనే పాఠశాలలో చేపట్టే కార్యక్రమాలు సక్రమంగా అమలవుతాయి. తద్వారా విద్యాభివృద్ధి సాధ్యమవుతుంది.అందుకే ప్రధానోపాధ్యాయులకు నాయకత్వ లక్షణాలపై దిశానిర్దేశానికి లీడర్‌షిప్ ట్రైనింగ్ ఇస్తున్నాం.

సద్వినియోగం చేసుకోవాలి
జి.మమ్మి, సమగ్రశిక్ష అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్



విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకమైంది. సాల్ట్ ప్రాజెక్టులో భాగంగా 4రోజుల పాటు రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ ట్రైనింగ్‌ను సమగ్రశిక్ష తరపున నిర్వహిస్తున్నాం. ప్రధానోపాధ్యాయులంతా శిక్షణ సక్రమంగా, సమర్థవంతంగా వినియోగించుకోవాలి.

రోడ్డు ప్రమాదంలో జనసేన నాయకుడి మృతి 7
పి.గన్నవరం మండలంలో ఘటన

గేదెను ఢీకొని యువకుడి మృతి 7
తాళ్లరేవులో ఘటన

తండ్రిపై హత్యాయత్నం కేసులో కుమారుడికి రిమాండ్ 7

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య 7
ద్వారపూడి రైల్వేస్టేషన్‌లో ఘటన

ఆటో కార్మికులకు అండగా ఉంటా: కార్మికశాఖ మంత్రి సుభాష్

అమలాపురం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): శ్రమను ఆయుధంగా చేసుకుని జీవనాధారం సాగిస్తున్న ఆటో కార్మికులకు ప్రభుత్వపరంగా అండగా ఉండి ఆదుకుంటామని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆటో కార్మికులకు హామీ ఇచ్చారు. అమలాపురం అంబేడ్కర్ కమ్యూనిటీ హాలులో ఆదివారం జిల్లాశాఖఅధ్యక్షుడు వాసంశెట్టి సత్తిరాజు అధ్యక్షతన ఆటోవాలా సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైనమంత్రి సుభాష్ మాట్లాడుతూ ఆటో కార్మికుల కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా అమలు చేస్తామన్నారు. కార్మికులకు ఏకష్టం వచ్చినా ఆదుకునేందుకు తానెప్పుడూ సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు. మిమ్మల్నే నమ్ముకుని ఎదురు చూస్తున్న కుటుంబాలకోసం ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ రోజూ ఇంటికి క్షేమంగా చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత బీమా కలిగి ఉండాలన్నారు. తొలుత ఆటో యూనియన్ సంఘాల నాయకులు పలు ప్రతిపాదనలు సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు. ఈనెల 15నుంచి ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న నేపథ్యంలో తమ ఉపాధికి భంగం వాటిల్లుతుందని, తమకు వృత్తి, ఉపాధి, రక్షణ కల్పించాలని కోరారు. పేదరికంలో ఉన్న కుటుంబాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పీ4 ద్వారా దత్తత తీసుకుని ఆర్థికంగా భరోసా ఇవ్వాలని కోరారు. గుర్తించిన సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఆటో కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. అనంతరం ఆటో యూనియన్ జిల్లాశాఖ అధ్యక్షుడు వాసంశెట్టి సత్తిరాజు, ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొప్పుల సత్తిబాబు, కోశాధికారి మోకా శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊటాల వెంకటేష్, బొంతు బాలరాజు, అమలాపురం డివిజన్ అధ్యక్షుడు బొలిశెట్టి శంకర్, కార్యదర్శి బొక్కా నాని, రామచంద్రపురం డివిజన్ అధ్యక్షుడు పెనుముచ్చి బాబు, సుకుమార్, ఆకుమర్తి సూర్యారావు, కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు ముద్రగడ శ్రీనివాసరావు, శీలం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంత్రి సుభాష్‌ను ఘనంగా సత్కరించారు.



కార్మికశాఖ మంత్రి సుభాష్‌ను సత్కరిస్తున్న ఆటో యూనియన్ నాయకులు

సామర్లకోటలో దారుణం

తల్లీ, ఇద్దరు కమార్తెల హత్య

తలపై బలమైన ఆయుధంతో గట్టిగా కొట్టి చంపినట్టు భావిస్తున్న పోలీసులు


భార్య, కుమార్తెల మృతదేహాల వద్ద బోరున విలపిస్తున్న ప్రసాద్


మాధురి (ఫైల్)


పుష్పకుమారి, జెస్సీలోవ (ఫైల్)



సామర్లకోట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోటలో ఆదివారం దారుణమైన సంఘటన జరిగింది. పట్టణంలోని సీతారామ కాలనీలో ఒక ఇంట్లోని తల్లి, ఇద్దరు కుమార్తెలు దారుణ హత్యకు గురయ్యారు. కుమార్తెల్లో ఒకరికి ఎనిమిదేళ్లు కాగా మరొకరికి ఆరేళ్లు కావడం విచారకరం. రోజూలాగే లారీ డ్రైవర్‌గా విధులకు వెళ్లిన వ్యక్తి ఉదయం ఇంటికి వచ్చి చూడగా తన భార్య, కూతుళ్లు విగత జీవులుగా రక్తపుమడుగులో పడి ఉండడంతో ఒక్కసారిగా తీవ్ర భయాందోళనకు గురయ్యాడు.

అసలేం జరిగింది?

వివరాల్లోకి వెళితే సామర్లకోట బ్రౌన్‌పేటకు చెందిన లారీ డ్రైవర్ ములపర్తి ప్రసాద్‌కు కోరుకొండ మండలం నిడిగట్ల గ్రామానికి చెందిన మాధురి(26)తో పదేళ్ల క్రితం వివాహం అయ్యింది. వారికి కుమార్తెలు ములపర్తి పుష్పకుమారి (8), జెస్సీలోవ(6) ఉన్నారు. ఈ కుటుంబం గత కొంతకాలంగా బ్రౌన్‌పేటకు సమీపాన గల సీతారామకాలనీలో నివాసం ఉంటున్నారు. ప్రసాద్ ఓ ప్రైవేట్ కంపెనీకి చెందిన వాహనంపై డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. రోజూ లాగే శనివారం రాత్రి విధులకు వెళ్లి తిరిగి ఆదివారం ఉదయం ఇంటికి వచ్చేసరికి ఎంతకూ తలుపులు తీయకపోవడంతో వెనక తలుపులు తొలగించి లోపలికి వెళ్లగా గదిలో భార్య, కుమార్తెలు విగతజీవులుగా రక్తపు మడుగులో ఉండడాన్ని చూసి షాక్ తిన్నాడు. దీంతో సామర్లకోట పోలీసులకు సమాచారం అందించాడు. సామర్లకోట సీఐ కృష్ణభగవాన్ సిబ్బందితో సంఘటనా స్థలికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మరోపక్క కాకినాడకు చెందిన క్లూస్ టీం బృందాలు సంఘటనా స్థలిలో వేలి ముద్రలను సేకరించడంతో పాటు పోలీసు జాగిలాలను వదిలారు. ముగ్గురినీ తలపై బలమైన ఆయుధంతో గట్టిగా కొట్టి హతమార్చినట్టు పోలీసులు ప్రాథమికంగా భావించారు.

పోలీసు బృందాల గాలింపు : ఎస్పీ

కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ హుటాహుటిన సామర్లకోట చేరుకుని సంఘటనకు దారితీసిన పరిస్థితులపై సామర్లకోట పోలీసు అధికారులతో సమీక్షించారు. అనంతరం విలేకర్లతో ఎస్పీ మాట్లాడుతూ తల్లీ, ఇద్దరు కుమార్తెలను హత్య చేసినవారిని తక్షణం అరెస్ట్ చేసేందుకు పోలీసు బృందాలు గాలింపు చర్యలు ప్రారంభించినట్టు వెల్లడించారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు ఎస్పీ వెంట పాల్గొన్నారు ఉన్నారు. ఒకే కుటుంబంలో ముగ్గురు దారుణ హత్యకు గురికావడంతో స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.

కుమార్తెకు తెచ్చిన పెళ్లి సంబంధం నచ్చలేదని వెళ్లి

కాలువలో మృతదేహంగా తేలి...


గడిగట్ల వరలక్ష్మి మృతదేహం

జగ్గంపేట రూరల్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): కుమార్తెకు తెచ్చిన పెళ్లి సంబంధం నచ్చలేదని ఇంటి నుంచి వెళ్లిపోయిన మహిళ కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం పురుషోత్తపట్నం పేజ్2 పక్కన కాలువలో మహిళ మృతదేహంగా తేలింది. మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని ఒడ్డుకు తీసి దర్యాప్తు చేపట్టారు. దీనిలో భాగంగా పెద్దాపురం రాజు కాలనీకి చెందిన గడిగట్ల వరలక్ష్మి (47)గా నిర్ధారణ అయింది. ఆమెకు భర్త సాయిబాబా, ఇద్దరు కూతుర్లు ఉన్నట్టు గుర్తించారు. అయితే చిన్న కుమార్తెకు భర్త సాయిబాబా ఇటీవల పెళ్లి సంబంధం తీసుకురావడం, ఆ సంబంధం వరలక్ష్మికి నచ్చకపోవడంతో కుటుంబంలో కలహాలు వచ్చాయని, ఈనెల 2న ఉదయం ఇంటి నుంచి వరలక్ష్మి బయటకు వెళ్లిపోతుండగా కూతురు అడ్డుపడినా వెళ్లిపోయిందని భర్త సాయిబాబా పోలీసులకు తెలిపాడు. వెంటనే జగ్గంపేటలోని బంధువుల ఇళ్ల వద్ద వెతుకుతుండగా కాలువలో మృతదేహం లభ్యమైనట్టు తెలిసి వెళ్లి చూడగా తన భార్య వరలక్ష్మిగా గుర్తిం చినట్టు సాయి బాబా తెలిపాడు. పెళ్లి సంబంధం ఇష్టం లేక ఇంటి నుంచి బయటకు వచ్చేసిందని, వరలక్ష్మి కాలువలో ప్రమాదవశాత్తు జారిపడిందో లేక దూకేసిందో తెలియాల్సి ఉందని ఎస్ఐ రఘునా థరావు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రోడ్డు ప్రమాదంలో జనసేన నాయకుడు మృతి


శ్రీనివాసరావు (ఫైల్)

పి.గన్నవరం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముంగండలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జిమ్ నిర్వాహకుడు, జనసేన నాయకుడు కత్తుల శ్రీనివాసరావు(35) మృతి చెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. వై.కొత్తపల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకుడు శ్రీనివాసరావు గత కొంతకాలంగా పోతవరంలో జిమ్ నిర్వహిస్తున్నాడు. ఈక్రమంలో ఆదివారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై వై.కొత్తపల్లి వెళ్తుండగా మార్గం మధ్యలో ముంగండ ముత్యాలమ్మ గుడి సమీపంలోకి వెళ్లే సరికి కుక్క అడ్డు రావడంతో అదుపుతప్పి సమీపంలో ఉన్న గోడను ఢీకొన్నా డు. దీంతో తలతో పాటు శరీరభాగాలకు బలమైన గాయాలు కావడంతో అంబాజీపేటలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సలహామేరకు వైద్యం నిమిత్తం కాకినాడ తరలించడంతో ఆసుపత్రికి తీసుకువెళ్లేసరికి శ్రీను మృతిచెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కవల పిల్లలు ఉన్నారు. శ్రీను అకాలమరణంతో వై.కొత్తపల్లిలో విషాద చాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని అమ లాపురం ప్రభుత్వాసుప త్రికి తరలించి కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ బి.శివకృష్ణ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీను పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నానని తెలిపారు.

నేటి నుంచి

వాడపల్లిలో పవిత్రోత్సవాలు

మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు


వాడపల్లిలో వేంకటేశ్వరస్వామికి పవిత్రాలతో అలంకరణ (ఫైల్)

ఆత్రేయపురం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలను వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం తిరుమల తరహాలో సోమవారం నుంచి 3 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఖండవిల్లి రాజేశ్వరవరప్రసాదచార్యులు బ్రహ్మత్వంలో వేదపండితులు సకల దోశ పరిహార్థం పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. సోమవారం ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, అకల్మష హోమం, సాయంత్రం అంకుర్పారణ, నవమూర్తి ఆవాహన, పంచసయ్యాధివాసం... మంగళవారం ఉదయం అష్టకళస స్థాపన, మహాశాంతిహోమం, సాయంత్రం పవిత్ర ఆరోహణ నిర్వహించనున్నారు. బుధవారం ఉదయం పవిత్ర విసర్జన, మహాపూర్ణాహుతి, కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొననున్నారు. ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ ఉపకమిషనర్, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. ఈనెల 4, 5, 6 తేదీల్లో ప్రతిరోజు నిర్వహించే అష్టోత్తర పూజలు, నిత్యకల్యాణాలు, ఉపనయనాలు రద్దు చేయడం జరిగిందని, 7వ తేదీన యథావిధిగా కార్యక్రమాలు జరుగుతాయని ఈవో తెలిపారు.

16 నుంచి విజయదుర్గా పీఠం వార్షికోత్సవాలు


పీఠంలో వార్షికోత్సవాల కరపత్రం విడుదల చేస్తున్న గాడ్ తదితరులు

రాయవరం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం వెదురుపాక విజయదుర్గా పీఠం 53వ వార్షికోత్సవాలు ఈనెల 16, 17, 18 తేదీల్లో నిర్వహించనున్నట్టు పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు తెలిపారు. ఆదివారం పీఠంలో ఆయన మాట్లాడుతూ 16న ఉదయం 8గంటల 45 నిమిషాలకు గాడ్ కుమార్తె సత్యవెంకట కామేశ్వరి చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభిస్తారని చెప్పారు. 16న ఉదయం భద్రాచలం వేదపండితులతో శ్రీసీతారాముల కల్యాణం, సాయంత్రం 6:30 గంటలకు నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన ఆధ్యాత్మికవేత్త కోట సునీల్ కుమార్ ఆధ్వర్యంలో శక్తిమాల, మణిద్వీప వర్ణనశ్లోకాల పారాయణం, సువాసినిల పూజల జరుగుతుందన్నారు. 17న ఉదయం నెల్లూరు జిల్లా జొన్నవాడ కామాక్షి తాయి ఆలయ అర్చకులతో నవారణ అర్చన, సాయంత్ర అన్నవరం వేదపండితులతో రమా సహిత వీరవెంకట సత్యనారాయణస్వామి కల్యాణం, 18న తిరుమల వేదపండితులతో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం వైఖానస ఆగమం ప్రకారం జరుగుతుందని, రాత్రి 7 గంటలకు విజయదుర్గా అమ్మవారికి లక్ష గులాబీల పూజ జరుగుతాయన్నారు. వార్షికోత్సవ వేడుకల కరపత్రాన్ని పీఠాధిపతి గాడ్ చేతులమీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో విజయదుర్గా సేవా సమితి ప్రతినిధులు గాదే భాస్కరనారాయణ, సత్యవెంకట కామేశ్వరి, బలిజేపల్లి రమ, పెదపాటి సత్యకనకదుర్గ, బుజ్జి, పీఠం పీఆర్వో బాబి తదితరులు ఉన్నారు.

భీమేశ్వరాలయంలో రైల్వే డీఆర్ఎం ప్రత్యేక పూజలు


భీమేశ్వరాలయంలో వేదాశీర్వచనం పొందుతున్న రైల్వే డీఆర్ఎం

సామర్లకోట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): విజయవాడ డివిజన్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనకియా ఆదివారం సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో వేదపండితులు డీఆర్ఎంకు సాదరంగా స్వాగతం పలికారు. ముందుగా ఆలయంలోని అన్ని ఉపాలయాల దేవతామూర్తులను దర్శించారు. అనంతరం భీమేశ్వరస్వామికి విశేష అభిషేక పూజలు, బాలాత్రిపుర సుందరికి విశేష కుంకుమార్చన పూజలు చేశారు. నంది మండపం వద్ద వేదాశీర్వచనంతో ప్రసాదాలు స్వీకరించారు. ఈవో స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని, శేషవస్త్రాన్ని అందజేశారు.

ఉత్కంఠగా..

కాకినాడలో మూడో రోజు జాతీయ మహిళా జూనియర్ హాకీ పోటీలు


హాకీ ఆడుతున్న ఉత్తరాఖండ్, అస్సాం జట్లు


మ్యాచ్ తిలకిస్తున్న ముఖ్య అతిథులు




ఉత్తరాఖండ్ ప్లేయర్‌కి ప్లేయర్ ఆఫ్ ది అవార్డు అందిస్తున్న రమణమూర్తి

కార్పొరేషన్ (కాకినాడ), ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): కాకినాడలో జరుగుతున్న ఇండియన్ ఆయిల్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళ జాతీయ చాంపియన్ షిప్-2025లో భాగంగా ఆదివారం మూడోరోజు రెండు మ్యాచ్‌లు హోరాహోరీగా సాగాయి. మ్యాచ్‌ల ఫలితం తేలక డ్రాగానే ముగిశాయి. ఇరు జట్లు గోల్స్ చేయడానికి పోటీపడ్డాయి. దీంతో ఉత్కంఠగా మ్యాచ్‌లు సాగాయి.

మ్యాచ్‌ల వివరాలు...

కాకినాడ క్రీడా మైదానంలోని ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్ లోని రెండు మ్యాచ్‌లు జరిగాయి. ఉత్తరాఖండ్ వర్సెస్ అస్సాం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 2-2 స్కోరు నమోదు చేయడంతో డ్రాగా ముగిసింది. బీహార్ వర్సెస్ తమిళనాడు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 2-2 స్కోరు నమోదు చేయడంతో డ్రాగా ముగిసింది. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సీఈవో హెడ్ ఆఫ్ ఫైనాన్స్ డి.రమణమూర్తి, కేంద్ర మంత్రిత్వ హైవే ఇండస్ట్రీస్ డైరెక్టర్ జీ.సత్తిబాబు ముఖ్య అతిథులుగా హాజరై మ్యాచ్‌లను వీక్షించారు. డీఎస్‌డీవో బి.శ్రీనివాస్ తదితరులు మ్యాచ్‌లను పర్యవేక్షించారు.

నిడదవోలులో చోరీ


ఇంటిని పరిశీలిస్తున్న డీఎస్పీ దేవకుమార్

నిడదవోలు, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు సంజీవయ్యనగర్ (బుక్కాపేట)లోని మనుబోలు వెంకటేశ్వరరావు ఇంట్లో భారీ చోరీ జరిగింది. గత వారం రోజులుగా ఇంటి యజమానికి ఆరోగ్యం బాగోలేకపోవడంతో విజయవాడలో ఉంటున్నారు. శనివారం రాత్రి ఆ కుటుంబం ఇంటికి చేరుకోగా ఇంట్లో దొంగలు పడినట్టు గుర్తించారు. సుమారు 20 కాసుల బంగారం, వెండి, నగదు చోరీ అయ్యాయని మనుబోలు గౌతమి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సంఘటనా స్థలాన్ని అడిషనల్ ఎస్పీ సుబ్బరాజు, కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్, సీసీఎస్ క్రైమ్ సీఐ శ్రీధర్‌కుమార్ తదితరులు పరిశీలించారు. క్లూస్‌టీం ఆ ఇంటి తలుపులపై నమోదైన వేలిముద్రలను సేకరించారు. కేసు నమోదు చేసినట్టు పట్టణ ఎస్ఐ తెలిపారు.

ఎన్‌కౌంటర్‌పై 6న విచారణ

రంపచోడవరం, ఆగస్టు 3 (ఆంధ్రజోతి): ఇటీవల కింటుకూరు అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌పై ఈనెల 6న బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మెజిస్ట్రీయల్ విచారణ చేపడుతున్నట్టు సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ ఆదివారం ప్రకటనలో తెలిపారు.

సత్యదేవుడి సన్నిధిలో భక్తుల రద్దీ

రూ.35 లక్షల ఆదాయం


రథంపై విహరిస్తున్న స్వామి,అమ్మవార్లు

అన్నవరం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): సత్యదేవుడి సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. సెలవుదినం, స్నేహితుల దినోత్సవం కారణంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు స్వామి సన్నిధికి విచ్చేసి స్వామివారి వ్రతం, దర్శనాలు చేసుకున్నారు. ప్రత్యేక దర్శనానికి గంట వ్యవధి, ఉచిత దర్శనానికి రెండు గంటల సమయం భక్తులు వేచిఉన్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఈవో సుబ్బారావు ఏర్పాట్లు చేశారు. ఆలయంలో 2800 వ్రతాలు జరగగా రూ.35 లక్షల ఆదాయం సమకూరింది. సత్యదేవుడికి ఆర్జిత సేవైన రథోత్సవం ఘనంగా జరిగింది.

నేటి నుంచి వనదుర్గమ్మకు ప్రత్యేక అలంకరణలు

రత్నగిరి క్షేత్రరక్షకి వనదుర్గ అమ్మవారికి సోమవారం నుంచి శ్రావణ మాసోత్సవాలు పురస్కరించుకుని ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలు నిర్వహించనున్నారు. సాయంత్రం లక్ష కుంకుమార్చనలు జరుగుతాయని భక్తులు పాల్గొనాలని దేవస్థానం అధికారులు కోరారు.

'లోవ'లో భక్తుల కోలాహలం

రూ.5.41 లక్షల ఆదాయం


ఆలయ ప్రాంగణంలో భక్తులు, దర్శనమిస్తున్న తలుపులమ్మ

తునిరూరల్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం తలుపు లమ్మ లోవ దేవస్థానం ఆదివారం భక్తులతో కోలాహలంగా మారింది. వేలాది భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిసింది. ప్రత్యేక క్యూలలో బారులుతీరి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో వంటావార్పులు చేసుకుని కుటుంబ సమేతంగా భోజనాలు చేశారు. ఆదివారం రూ.5.41 లక్షలు ఆదాయం సమకూరినట్టు ఈవో విశ్వనాథరాజు తెలిపారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపిక

జగ్గంపేట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా జగ్గంపేట గవర్నమెంట్ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులను రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపిక చేసినట్టు జూడో జిమ్ అండ్ కరాటే మాస్టర్ టీవీవీ రమణ తెలిపారు. బి.ఓంకార్, టి.వివేక్, పి.జయ, బిబ్లేస్సిరాజ్, జె.రవీంద్ర, అభి, కె.సింహాచలం, వి.శ్రీలక్ష్మి, ఏ.దుర్గాధరన్, సీహెచ్ శ్రీరామ్, వి.వీరమణికంఠ, కెఎస్.రాజ్, ఎ.శిరీష, బి.తేజస్వి, బి.దయ, టి.వైష్ణవి, పి.సంజయ్, జి.ఆదిశంకర్, డి.శ్రీనివాస్, జి.జోషఫ్, శ్రీరామ్ జి.పరమేశ్వరి, టి.సంధ్య గాయత్రి, ఏఎస్‌బి.అమృతలు పల్నాడు జిల్లాలో ఈనెల 9,10న జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. విద్యార్థులను కాకినాడ డీఎస్పీ కోచ్ తేజ, సాయి కృష్ణ, దేవి కృష్ణశ్రావణ్ తులసి పలువురు అభినందించారు.


పోటీలకు ఎంపికైన విద్యార్థులు

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య


బాలకృష్ణ (ఫైల్)

మండపేట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): జీవితంపై విరక్తితో యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రాజమహేంద్రవరం జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ వై.నాగేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం అంగరకు చెందిన గుత్తుల యువబాలకృష్ణ (26) మండపేట పట్టణంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. నానమ్మ వద్ద ఉంటున్నాడు. అతడి తల్లి హైదరాబాద్‌లో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తోంది. బాలకృష్ణ నానమ్మ వద్ద ఉంటున్నాడు. పలు కారణాల వల్ల జీవితంపై విరక్తి చెందిన బాలకృష్ణ ఈనెల 2న ద్వారపూడి రైల్వేస్టేషన్‌లో రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌కు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం యువకుడు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు ఆదివారం అప్పగించామని హెడ్‌కానిస్టేబుల్ వై.నాగేశ్వరరావు తెలిపారు.

గేదెను ఢీకొని యువకుడి మృతి

మరొకరికి గాయాలు


తాతాజీవర్మ (ఫైల్)

తాళ్లరేవు, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం కోరింగ 216 జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. కోరింగ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కోరింగ పంచాయతీ చినబొడ్డువెంకటాయపాలెం గ్రామానికి చెందిన కొప్పాడి తాతాజీవర్మ (19) స్నేహితుడుతో కలసి ద్విచక్రవాహనంపై కాకినాడ బయలుదేరారు. కోరింగ దుర్గమ్మగుడి ప్రాంతానికి వచ్చేసరికి ద్విచక్రవాహనానికి గేదె అడ్డురావడంతో ఢీకొని ఇద్దరు కిందపడ్డారు. దీంతో తాతాజీవర్మ తలకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతిచెందాడు. స్నేహితుడు స్వల్పగాయాలతో బయటపడ్డాడు. తాతాజీ వర్మ మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కోరింగ ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు.

తండ్రిపై హత్యాయత్నం కేసులో కుమారుడికి రిమాండ్

అమలాపురం రూరల్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): మానవత్వాన్ని మరిచి బీమా సొమ్ముల కోసం తండ్రి వెంకటరమణపై హత్యా యత్నం చేసిన కేసులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం సాకుర్రుకు చెందిన వైసీపీ యువ నాయకుడు విప్పర్తి హర్షవర్ధన్‌కు ఈ నెల 14వ తేదీ వరకు కోర్టు రిమాండ్ విధించినట్టు అమలాపురం తాలూకా ఎస్ఐ వై.శేఖర్‌బాబు తెలిపారు. హర్షవర్ధన్‌ను అమలాపురం ఏజీఎఫ్‌సీఎం మెజిస్ట్రేట్ రహ్మతుల్లా ముందు హాజరు పరుచగా రిమాండ్ విధించగా కొత్తపేట సబ్ జైలుకు తరలించినట్టు ఎస్ఐ పేర్కొన్నారు.

ఎనిమిది మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

గొల్లప్రోలు రూరల్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు శివారు ప్రాంతాల్లోని బహిరంగ ప్రదేశాల్లో పేకాడుతున్న వారిపై ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం దాడి చేశారు. సిద్దా రాంబాబు, షేక్ రహీంబాబును అరెస్టు చేసి వారి నుంచి రూ.2,400 నగదు స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన వారు పరారయ్యారు. ఇద్దరినీ కోర్టులో హాజరుపరచనున్నట్టు పోలీసులు తెలిపారు. గొల్లప్రోలు పట్టణ శివారులో పేకాట శిబిరంపై ఎస్ఐ ఎన్.రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం సాయంత్రం దాడులు నిర్వహించారు. ఆరుగురిని అరెస్టు చేసి రూ.17,700 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిని కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

పూర్వ విద్యార్థులు.. అపూర్వ కలయికలు




కాకినాడలో కలిసిన పదోతరగతి పూర్వ విద్యార్థులు, సామర్లకోటలో పూర్వ విద్యార్థులు

కాకినాడ రూరల్/సామర్లకోట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): కాకినాడ పీఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో 1996-97లో చదువుకున్న విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. ఒకరినొకరు పలుకరించుకుని ఆనాటి తీపిజ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. సమ్మేళనంలో రాష్ట్ర ఇంటర్‌విద్య ఆదనపు డైరెక్టర్ పి.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా.. ప్రత్యేక అతిథులుగా కాంతారావు, మల్లేశ్వరరావు, సూర్యకాంతం, సుబ్రహ్మణ్యం, ఆర్జేడీ రాజు, సుందర్‌బాబు, శేషగిరి, రోహిణి, హెల్డా, సత్యనారయణమ్మ పాల్గొన్నారు. పూర్వవిద్యార్థులు తమ గురువులందర్నీ సత్కరించారు. సమ్మేళనంలో పాఠశాల విద్య జోన్-2ఆర్జేడీ జి.నాగమణి, డీఈవో పి.రమేష్, ఏపీసీ పి.వేణుగోపాలరావు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొనగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని ప్రేమజ్యోతి అధ్యక్షత వహించారు. అలాగే 42 ఏళ్ల క్రితం సామర్లకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకూ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కలిశారు. ఫ్రెడ్‌షిప్‌డే సందర్భంగా వీరంతా ఒకే వేదికపై కలుసుకుని నాటి అల్లరిపనులు, చిలిపిచేష్టలను గుర్తు చేసుకుని కేరింతలు కొట్టారు.

ఉపాధ్యాయుడు నరసింహారావుకు సన్మానం

అల్లవరం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): కోడూరుపాడు జడ్పీ హైస్కూలులో జీవశాస్త్ర స్కూలు అసిస్టెంట్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పీవీవీఎల్ నరసింహారావును మండల విద్యాధికారి-2 ఎస్.ఏడుకొండలు, ఉపాధ్యాయులు సన్మానించారు. మాజీ వ్యాయామోపాధ్యాయుడు ఉండ్రు ముసలయ్య, పెదమల్లు సతీష్, తలాటం పాల్గొన్నారు.

వెంకన్న ఆదాయం రూ.6.44లక్షలు

ఆత్రేయపురం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.6,44,644 లభించినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.

అసంపూర్తిగా కమ్యూనిటీ భవనం

- వైసీపీ పాలనలో పడకేసిన పనులు
- నేడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన వైనం
- మద్యం సీసాలు, పెంకులతో అస్తవ్యస్తంగా మారిన భవనం
- పాలకులు పట్టించుకోవాలని స్థానికుల వేడుకోలు





పి.గన్నవరంలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ భవనం, భవనం లోపల ఖాళీ మద్యం సీసాలు, సీసా పెంకులు

పి.గన్నవరం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): నిరుపేదలు ఇబ్బందులు పడకుండా శుభకార్యాలు నిర్వహించుకునేందుకు 2014-19లో అప్పటి టీడీపీ ప్రభుత్వం పలు కాలనీల్లో కమ్యూనిటీ భవనాలు ఏర్పాటుకు అనుమతులు ఇచ్చింది. పి.గన్నవరం శివారు అంబేడ్కర్ కాలనీలో గెయిల్ ఇండియా నిధులు రూ.50లక్షలతో కమ్యూనిటీ భవనం, కాంపౌండ్‌వాల్ నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. 2018లో అప్పటి ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి భవన సముదాయానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రారంభమైన పనులు నిధులు లేమితో మధ్యలో ఆగిపోయాయి. వైసీపీ హయాంలో రూ.10లక్షలు నిధులు కేటాయించారు. పని చేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడంతో ఆ నిధులు రద్దయ్యాయి. అయితే భవన నిర్మాణం, ప్రహరి పూర్తికావాలంటే మరో రూ.50లక్షలు నిధులు అవసరం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ భవనాన్ని కనీసం పట్టించుకోలేదని విమర్శలు వచ్చాయి. అప్పట్లో నియోజకవర్గ పెద్దలు, అధికారులు కన్నెత్తి చూడలేదు. దీంతో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ భవనం స్థానిక యువతకు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. రాత్రి సమయాల్లో కమ్యూనిటీ భవనం లోపల మద్యం సేవించి సీసాలను పగలుగొట్టడంతో ఆ ప్రాంతంలో సీసా పెంకులు పేరుకుపోయాయి. అలాగే స్థానిక యువత ధూమపానం చేయడానికి ఈకమ్యూనిటీ భవనాన్ని ఉపయోగిస్తున్నారని స్థానికులు విమర్శలు చేస్తున్నారు. భవనం ఎదుట చెత్త, చెదారంతో ఆప్రాంతం అస్తవ్యస్తంగా మారింది. స్థానిక ఎమ్మెల్యే చర్యలు తీసుకుని కమ్యూనిటీ భవనం పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

బోధనేతర పనులతో పాఠశాలలు మూతపడే పరిస్థితి

- ప్రధానోపాధ్యాయుల సంఘ జిల్లా శాఖ అధ్యక్షుడిగా ప్రకాష్



ప్రమాణ స్వీకారం ప్రధానోపాధ్యాయుల సంఘ జిల్లా శాఖ కార్యవర్గం

అమలాపురం టౌన్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎక్కువ సమయం బోధనేతర పనులు చేయ్యాల్సి వస్తుండడంతో విద్యార్థులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయలేని పరిస్థితి ఏర్పడిందని ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విద్యాశాఖ ప్రవేశపెట్టిన విద్యార్థి మూల్యాంకన బుక్‌లెట్లు సరిచేయడం, ఏకోపాధ్యాయ పాఠశాలలు, ఉపాధ్యాయులు తక్కువగా ఉన్న పాఠశాలల్లో ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ఉపాధ్యాయులను యాప్‌ల భారం తగ్గించి విద్యాబోధనకే పరిమితం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కోనసీమ జిల్లా ప్రధానోపాధ్యాయుల సర్వసభ్య సమావేశం అమలాపురం శ్రీ వాగ్దేవి స్కూలు ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా, పరిశీలకునిగా హాజరైన శ్రీనివాసరావు విద్యారంగ పరిస్థితులపై మాట్లాడారు. అనంతరం జిల్లాశాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాశాఖ అధ్యక్షుడిగా మోకా ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా నిమ్మకాయల గణేశ్వరరావు, కోశాధికారిగా రాయుడు ఉదయ భాస్కరరావు, గౌరవాధ్యక్షుడిగా జొన్నలగడ్డ ఎస్ఎస్ గోపాలకృష్ణలను ఎన్నుకున్నారు. రాష్ట్ర కౌన్సిలర్లుగా బొరుసు వీవీ సుబ్రహ్మణ్యం, పి.శ్రీనివాస్, యు.మాచిరాజు, జిల్లా కౌన్సిలర్లుగా పి.పల్లయ్యశర్మ (ఆర్గనైజింగ్ కార్యదర్శి), పీఏన్వీ ప్రసాదరావు (హెడ్‌క్వార్టర్ కార్యదర్శి), మహిళా ప్రతినిధులు చిట్టినీడి నిరంజని, పి.వాసంతి, మున్సిపల్ స్కూల్స్ ప్రతినిధిగా కాశి గణసత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులుగా గుబ్బల నాగసత్యనారాయణ, ఎం.వెంకట్రాజు, పి.శ్రీరామచంద్రమూర్తి, సంయుక్త కార్యదర్శులుగా బి.చిరంజీవిరావు, టీవీ రాఘవరెడ్డి, ఎం.రాజులను ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకునిగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కోశాధికారి సీవీవీ సత్యనారాయణలు వ్యవహరించారు.

కోనసీమను ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దాలి



పోలీసు ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను అభినందిస్తున్న ఎస్పీ సత్తిబాబు

అమలాపురంటౌన్, ఆగస్టు3(ఆంధ్రజ్యోతి): కోనసీమ ప్రాంతాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలని విజయవాడ ఎస్పీ మోకా సత్తిబాబు పేర్కొన్నారు. పేదలకు విద్యను అందించి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. శ్రీచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొంది పోలీసు ఉద్యోగాలు సాధించిన 14మంది అభ్యర్థుల అభినందన సభ ఆదివారం అమలాపురంలో నిర్వహించారు. సత్తిబాబుతో పాటు అమలాపురం డీఎస్పీ టీఎస్ఆర్కే ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఒక కానిస్టేబుల్ పోస్టుకు 70మంది చొప్పున అభ్యర్థులు పోటీ పడ్డారంటే విజేతలు ఎంత కష్టపడ్డారో అర్థం చేసుకోవాలని సత్తిబాబు పేర్కొన్నారు. డీఎస్పీ టీఎస్ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు రక్షణ కవచంలా పోలీసు వ్యవస్థ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో చొల్లంగి అప్పాజీ, గోసంగి బంగార్రాజు, నందిక సిద్ధార్థకుమార్, రేవు తిరుపతిరావు, వాకపల్లి భీమారావు, పెట్టా వెంకటరావు, నేరేడుమిల్లి సత్యనారాయణ, సాధనాల నాగబాబు, దాసరి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన ఉమ్మడి జిల్లాకు చెందిన టి.మల్లిక, అంబటి భాగ్యలక్ష్మి, పోలవరపు సత్య, జనిపెల్ల శాంతిశ్రీ, పులిదిండి ప్రశాంత్, పెట్టా మురళీ, పాము గౌతమ్, ఓలేటి శివకుమార్, కొల్లు జనార్ధనరావు, అడపా చంద్రశేఖర్, జల్లి నాగమణి, పెయ్యల వెంకటకృష్ణారెడ్డి, జొన్నాడ ప్రశాంత్‌కుమార్, సబ్బతి ప్రతాప్‌లకు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు.

ఐకాన్ అవార్డు గ్రహీత అప్పారావుకు సన్మానం



అవార్డు గ్రహీత అప్పారావును సత్కరిస్తున్న నాయకులు

అమలాపురం రూరల్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఐకాన్-2025 అవార్డు పొందిన రోళ్లపాలెంలోని గున్నాపంతుల అగ్రహారం ప్రాథమికోన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు ఆదుర్తి వెంకటఅప్పారావును నాయకులు సత్కరించారు. విద్యార్థుల్లో దేశభక్తిని నింపుతూ నీతిని బోధిస్తున్న అప్పారావు మాస్టారు సేవలను కొనియాడారు. నాయకులు కంచిపల్లి రాము, గుమ్మళ్ల రవి, డేగుల శ్రీను, డేగల నాగబాబు ఆధ్వర్యంలో దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు.

రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలి



కొమానపల్లిలో రాజ్యాంగంపై అవగాహన కల్పిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ సమితి సభ్యులు

ముమ్మిడివరం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): పౌర హక్కులను పరిరక్షించే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందని నియోజకవర్గ రాజ్యాంగ పరిరక్షణ సమితి సభ్యులు పేర్కొన్నారు. కొమానపల్లి పంచాయతీ పరిధిలోని మొల్లివారిపేటలో ఆదివారం ఇంటింటికీ భారత రాజ్యాంగంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. రాజ్యాంగ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెనుమాల సుధీర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాల్లోని మనువాద, మతోన్మాద ప్రభుత్వాలు పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నాయన్నారు. రాజ్యాంగం పౌరులకు స్వేచ్ఛా సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి హక్కులు కల్పించిందన్నారు. కార్యక్రమంలో పెట్టా శ్రీనివాస్, తాటిపాక దుర్గబాబు, కుంచే చినబాబు, శరత్, మొల్లి అర్జున్, సింహాద్రి, రమేష్ పాల్గొన్నారు.

'మాలలపై దాడులు చేస్తే సహించేది లేదు'



సమావేశంలో మాట్లాడుతున్న రమణ

అమలాపురం రూరల్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): మాల సామాజికవర్గమే లక్ష్యంగా జిల్లాలో దాడులు జరుగుతున్నాయని దళిత నాయకుడు, వీసీకే పార్టీ రాష్ట్ర నాయకుడు బొంతు రమణ ఆరోపించారు. అమలాపురం అల్లర్ల తరువాత దాడులు మరింత పెరిగాయని విమర్శించారు. నడిపూడి డాబా గార్డెన్స్‌లో బొంతు రమణ ఆధ్వర్యంలో ఆదివారం దళిత నాయకుల సమావేశం నిర్వహించారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ ఒక కులానికి కొమ్ము కాయడం సరికాదన్నారు. దళితుడు దోనిపాటి మహేష్‌పై హత్యాయత్నం కేసులో అసలు కారకుడైన రాయల్ కళాశాల ప్రిన్సిపాల్ గుత్తుల విజయ్‌కుమార్‌ను రాజకీయ ఒత్తిళ్లతో తప్పించారన్నారు. విజయ్‌కుమార్‌ను అరెస్టు చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో దళిత నాయకులు మాకే భీమారావు, జక్కుల అరుణ్‌కుమార్, గిడ్ల వెంకటేశ్వరరావు, జల్లి శ్రీనివాసరావు, జిత్తుక సత్యనారాయణ, కొండా దుర్గారావు, కారెం వెంకటేశ్వరరావు, శెట్టిబత్తుల తులసీచింతారామకృష్ణ, ఊటాల వెంకటేష్, ముత్తాబత్తుల రమణ, మోకా శ్రీను, మెండి డేవిడ్‌అంబేడ్కర్ పాల్గొన్నారు.

గోశాలకు 350కిలోల దాణా వితరణ



దాణా అందజేస్తున్న బెల్లంకొండ నరసింహమూర్తి, కుటుంబ సభ్యులు

అంతర్వేది, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న గోశాలకు మోరి గ్రామానికి చెందిన బెల్లంకొండ నరసింహమూర్తి, కుటుంబ సభ్యులు(అల్లుళ్లు) పిప్పళ్ల వీరవెంకటదుర్గావిజయ్‌కుమార్, అన్నంనీడి కృష్ణమూర్తి, దూగర (చింటూ) 350కిలోల దాణా బస్తాలు పది అందించారు. ఆదివారం దాతలకు ఆలయ సహాయ కమిషనర్ ఎంకేటీఎన్వీ ప్రసాద్ స్వామివారి దర్శనం చేయించి ప్రసాదం అందించారు. కార్యక్రమంలో జి.గణేష్, జక్కంపూడి మాణిక్యాలరావు, రావి ప్రసాద్, గునిశెట్టి శివ, అడబాల వీరమణికంఠ పాల్గొన్నారు.

స్నేహితుల దినోత్సవంలో ఎమ్మెల్యే



మలికిపురం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం సందడి నెలకొంది. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి పలువురు స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యేను కలిసి తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో గుండుబోగుల పెద్దకాపు, దిరిశాల బాలాజీ, చాగంటి స్వామి, ముప్పర్తి నాని, పిండి సత్యనారాయణ, బొక్కా గోవిందు తదితరులు ఉన్నారు.

సేవా దృక్పథం కలిగిన నటుడు చిరంజీవి



బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే గిడ్డి

అంబాజీపేట, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): నటనతో ప్రేక్షకులకు ఆనందాన్ని కలిగించి, సమాజంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల హృదయాల్లో నిలిచిన వ్యక్తి మెగాస్టార్ చిరంజీవి అని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా చిరంజీవి యువత వ్యవస్థాపకుడు రవణం స్వామినాయుడు ఆదేశాలతో మాచవరంలో మెగా డ్యాన్స్ కాంపిటేషన్ ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు పలు గీతాలకు నృత్యప్రదర్శన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ చిరంజీవి అంటే తనకు ఎనలేని అభిమానమన్నారు. సేవా దృక్పథం కలిగిన వ్యక్తి మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఈసందర్భంగా వేదికపై కేక్‌కట్ చేసి చిరంజీవికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డ్యాన్స్ ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన వారికి ఎమ్మెల్యే బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఏపీ అటవీ శాఖ ఐటీ అడ్వయిజర్ పెన్నమరెడ్డి నాగబాబు, నీటిపారుదల శాఖ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, బీజేపీ నాయకులు నల్లా పవన్‌కుమార్, నాయకులు అరిగెల సూరిబాబు, మైపాల తాతాజీ, నల్లా చిట్టిబాబు, నిర్వాహకులు పాల్గొన్నారు.

మట్టి అక్రమ రవాణా

చర్యలు తీసుకోవాలని ప్రజల వినతి



ట్రాక్టర్ నుంచి తొట్టె విడిపోయి రోడ్డుపై పడిన మట్టి

కాట్రేనికోన, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): మండలంలో మట్టి అక్రమ రవాణాకు అడ్డూఅదుపూ లేకుండా పోయింది. పగలూ, రాత్రీ లారీలు, ట్రాక్టర్ల ద్వారా మట్టిని యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఈఅక్రమ రవాణాలో కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాక్టర్ల నుంచి మట్టి కింద పడిపోయి వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు దుమ్ము, ధూళితో నిండిపోతున్నాయి. లైసెన్సు లేకుండా నడపడం, మైనర్లు డ్రైవ్ చెయ్యడం ఆందోళన కల్గిస్తోంది. ట్రాక్టర్లకు స్పీకర్లు బిగించి, అధిక శబ్దంతో నిర్లక్ష్యంగా ట్రాక్టర్లు నడపడంతో స్థానికుల్లో ఆందోళన పెరిగింది. తాజాగా జరిగిన ఒక సంఘటనలో ట్రాక్టర్ నుంచి తొట్టె విడిపోయి రోడ్డుపై పడింది. ఇది మట్టి రవాణాదారుల నిర్లక్ష్యాన్ని చాటుతోందని అంటున్నారు. మట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వెయ్యాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.


తపాలా శాఖలో బాబ్జికి ప్రత్యేక గుర్తింపు



పోస్టల్ శాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన మాగాపు బాబ్జి దంపతులను సత్కరిస్తున్న పోస్టల్ శాఖ ప్రతినిధులు

అమలాపురం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): తపాలా శాఖలో 36ఏళ్లు సేవలు అందించిన మాగాపు వీరవెంకటసత్యసూర్య నరసింహం(బాబ్జి)కి ప్రత్యేక గుర్తింపు ఉందని విశాఖపట్నం రీజియన్ విశ్రాంత పోస్టుమాస్టర్ జనరల్ ఎం.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కొంకాపల్లి రామకృష్ణా సేవాసమితి సమీపంలో ఆదివారం బాబ్జి ఉద్యోగ విరమణ వీడ్కోలు సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. అమలాపురం సబ్‌డివిజన్ మెయిల్ ఓవర్సీస్‌గా పనిచేస్తూ బాబ్జి ఉద్యోగ విరమణ చేయగా సన్మాన సభలో ఎఫ్ఎన్‌పీవో ఆలిండియా సెక్రటరీ జనరల్ వాసిరెడ్డి శివాజీ ఆయన సేవలను ప్రశంసించారు. సంఘ పరంగా ఆయన అందించిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో అమలాపురం పోస్టల్ సూపరింటెండెంట్ ఆర్.నవీన్‌కుమార్, విశ్రాంత సూపరింటెండెంట్ సూర్యప్రకాశరావు,మూర్తి, శ్రీరాములు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీధరం, పోస్టల్ ఇనస్పెక్టర్లు కోటేశ్వరరావు, వంశీ, అమర్‌నాథ్, శ్రీనివాస్ పాల్గొని బాబ్జి దంపతులకు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. విజయవాడ, విశాఖపట్నం, ఢిల్లీ నుంచి పోస్టల్ ఉద్యోగులు, యూనియన్ నాయకులు అధికసంఖ్యలో హాజరయ్యారు.

నాగాదిత్యన్‌కు పంచాంగ వైభవరత్న బిరుదు ప్రదానం



పంచాంగ వైభవరత్న బిరుదు అందుకున్న నాగాదిత్యన్‌ను సత్కరించిన దృశ్యం

అమలాపురం టౌన్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): శ్రీలలిత కళా సమాఖ్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని చిక్కడ్‌పల్లి త్యాగరాయ గాన సభలో ఆదివారం వివిధ రంగాలకు చెందిన పండితులను సత్కరించారు. అమలాపురం పట్టణానికి చెందిన ప్రముఖ పంచాంగకర్త, జోతిష్య, ముహూర్త, వాస్తు శాస్త్రవేత్త ఉపద్రష్ట నాగాదిత్యన్‌కు పంచాంగ వైభవరత్న బిరుదును ప్రదానంచేసి మెమెంటోతో సత్కరించారు. సువర్ణ గంటాకంకణం అందించారు. సంస్థ కార్యదర్శి మహేంద్రవాడ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు, ప్రముఖ సినీనటుడు శివాజీరాజా తదితర ప్రముఖుల చేతులమీదుగా సువర్ణ గంటా కంకణంతో నాగాదిత్యన్‌ను సత్కరించారు. ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన 78మంది పండితులను సత్కరించినట్టు నాగాదిత్యన్ తెలిపారు.

కూటమి పాలనలో రైతులకు అండ

అల్లవరం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): అన్నదాతసుఖీభవ- పీఎం కిసాన్ పథకం ద్వారా రైతుల ఖాతాల్లో నిధులు జమచేయడంతో టీడీపీ కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందని కోనసీమ రైతు పరిరక్షణ సంఘ అధ్యక్షుడు యాళ్ల బ్రహ్మానందం అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారని సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లకు యాళ్ల బ్రహ్మానందం, టీడీపీ నాయకులు అల్లు సత్తిబాబు, పచ్చిమాల ఏడుకొండలు ధన్యవాదాలు తెలిపారు.

ఫ్రీ టైమ్ సర్వీస్ ఫౌండేషన్ సాయం అందజేత



పేదలకు నిత్యావసరాలు అందజేస్తున్న ఫ్రీటైమ్ సర్వీస్ ఫౌండేషన్ ప్రతినిధులు

అమలాపురంరూరల్, ఆగస్టు3 (ఆంధ్రజ్యోతి): ఫ్రీటైమ్ సర్వీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బండారులంకలోని భర్తను కోల్పోయిన చేనేత కార్మికురాలు అనంతలక్ష్మికి నిత్యావసర వస్తువులను అందజేశారు. అదేవిధంగా వృద్ధాప్యంలో అందరికీ దూరమైన ఒంటరిగా జీవిస్తున్న అంబేడ్కర్‌నగర్‌కు చెందిన పులిదిండి గనికమ్మకు నిత్యావసర సరుకులను ఫౌండేషన్ అధ్యక్షుడు తులా రాంబాబు, కార్యదర్శి కాశిన ఫణీంద్ర, తులా సత్య చేతులమీదుగా పంపిణీ చేశారు. అమలాపురం శ్రీవెంకటేశ్వరా డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు యాజమాన్యంతో కలిసి రోళ్లపాలేనికి చెందిన భార్గవ్‌రామ్‌కు గుండె వైద్యం నిమిత్తం రూ.5వేలు, రావులపాలేనికి చెందిన కిడ్నీ వ్యాధి గ్రస్తుడు నారాయణరావుకు రూ.5వేలు ఆర్థికసాయాన్ని అందించారు. కరస్పాండెంట్ కేవీఆర్ఎన్ నరసింహారావు, ప్రిన్సిపాల్ కేఎస్వీఎన్ మనోహర్, కరాటం ప్రవీణ్, చోడే జాన్‌పాల్, యాలంగి వరప్రసాద్, సీలి సంసోను పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో యానాం నుంచి పోటీ



యానాం, ఆగస్టు3(ఆంధ్రజ్యోతి):వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో యానాం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని ప్రముఖ వ్యాపారవేత్త తోటరాజు ప్రకటించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లా డారు. యానాం ప్రజలకు కొన్ని ఏళ్లుగా సేవలు అందిస్తున్నానన్నారు. ప్రజలకు మరింత సేవచేయాలనే ఆలోచనతో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో యానాం నుంచి పోటీ చేయాలని నిర్ణయించానన్నారు. తనకు ప్రజలందరూ సహకరించి ఆశీర్వదించాలని కోరారు. ఎవరికి ఏసమస్య వచ్చినా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈనెల8న యానాం గాజుల గార్డెన్స్‌లో తోటరాజు ఫాలోవర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే సమావేశంలో మరిన్ని వివరాలు తెలియజేస్తానన్నారు.

'మోసపూరిత హామీలు'

పి.గన్నవరం, ఆగస్టు3(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను నమ్మించారని వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు విమర్శించారు. ఆర్.ఏనుగుపల్లి, కె.ముంజవరం గ్రామాల్లో ఆదివారం జరిగిన బాబు ష్యూరిటీ -మోసంగ్యారంటీ కార్యక్రమాల్లో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి, మందపాటి కిరణ్ కుమార్, యన్నాబత్తుల ఆనంద్, అడ్డగళ్ల వెంకటసాయిరామ్, నక్కా వెంకటేశ్వరరావు, దొమ్మేటి శివరామన్, దేశరాజు సీతారామయ్య పాల్గొన్నారు.

పంచాయతీ ముందే అధ్వానంగా రోడ్డు



వర్షం నీటితో అధ్వానంగాఉన్న రోడ్డు

మామిడికుదురు, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): మామిడికుదురులో పంచాయతీ కార్యాలయం ఎదుటు ఉన్న రోడ్డు అధ్వానంగా తయారైంది. పంచాయతీ ఎదురుగా రోడ్డు పల్లంగా మారడంతో వర్షం వస్తే నీరుచేరి పంచాయతీకి వచ్చే ప్రజలకు ఇబ్బందికరంగా తయారైంది. పంచాయతీ ఆవరణలో వాటరు ట్యాంకు నిర్మించడం వల్ల రోడ్డు పల్లం కావడంతో ఈ సమస్య ఉత్పన్నమైంది. వర్షాకాలంలో ఈ పల్లపు ప్రాంతంలో నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే రోడ్డును మెరకచేసి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు, ఉద్యోగులు కోరుతున్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



అమలాపురం రూరల్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): అమలాపురం అబ్బిరెడ్డివారి వీధిలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన రెండు కుటుంబాల వారిని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం పరామర్శించారు. మంత్రి సుభాష్ తక్షణ సాయం కింద ఒక్కొక్కరికీ రూ.15వేలు చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థికసాయం చెక్కులను అందించారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి అగ్ని ప్రమాద బాధితులు కుంచే శాంతమ్మ, వాసంశెట్టి పెద్దిరాజు హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం

అమలాపురం రూరల్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): సమనసకు చెందిన పేరాబత్తుల రామకృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మిత్ర బృందం ఆధ్వర్యంలో సమనసలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అమలాపురం తాలూకా సీఐ డి.ప్రశాంత్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై కృష్ణ కుమార్తె, కుమారుడితో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సీఐ ప్రశాంత్‌కుమార్ స్వచ్ఛందంగా రక్తదానం చేసి రక్తదాన విశిష్టతను వివరించారు. అనంతరం కృష్ణ స్నేహితులు సేకరించి పోస్టాఫీసులో జమ చేసిన రూ.1.30లక్షల డిపాజిట్ పుస్తకాలను ఆయన పిల్లలకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పరమట శ్యామ్‌కుమార్, ఉపసర్పంచ్ మామిళ్లపల్లి దొరబాబు, మాజీ ఎంపీపీ యెరుబండి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ సత్తి రామచంద్రరావు, మాజీ సర్పంచ్ నడింపల్లి ఉదయబాబు, మాజీ సొసైటీ అధ్యక్షుడు మామిళ్లపల్లి రాజారావు, మామిళ్లపల్లి సుబ్బరాజు, టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు కరెళ్ల సూర్యభాస్కరరావు, చంటిరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉండాలి

అంబాజీపేట, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యలు పరిష్కరించేందుకు అందరూ సంఘటితంగా ఉండాలని ఏపీ ఎలక్ట్రికల్ రెగ్యులేటరీ కమిషన్ సభ్యుడు ముత్యాల జమీలు కోరారు. అంబాజీపేటలోని అభ్యుదయ రైతు కొర్లపాటి కోటబాబు వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం రైతుల సమావేశం నిర్వహించారు. రైతుల కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. అనంతరం రైతు నాయకులు ముత్యాల జమీలు, అరిగెల బలరామమూర్తిని సత్కరించారు. కార్యక్రమంలో మట్టపర్తి పరమేశ్వరరావు, దొమ్మేటి వెంకటేశ్వరరావు, నిట్టాల విజయసాయి, సుదాబత్తుల శ్రీను, కొలిశెట్టి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై దాడులు

అమలాపురం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): అమలాపురం పట్టణ సీఐ పి.వీరబాబు ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. స్థానిక ఎర్రవంతెన సమీపంలోని లాడ్జిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.3800 స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్టు ఎస్ఐ కిశోర్‌బాబు తెలిపారు. శ్రీరామ్‌నగర్‌లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేయగా నలుగురిని అదుపులోకి తీసుకుని రూ.12వేలు నగదుతో పాటు నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. ఈదాడుల్లో పట్టణ ఎస్ఐలు శ్రీనివాస్, జోషి తదితరులు పాల్గొన్నారు.

మండపేట

• కొత్తపేట • మండపేట • రామచంద్రపురం

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్



ప్రభుత్వ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న మంత్రి సుభాష్

ద్రాక్షారామ, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కూటమి పాలన సాగుతోందని మంత్రి సుభాష్ అన్నారు. ఆదివారం రామచంద్రపురం మండలం తాడిపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలన్నిటినీ అమలు చేశామన్నారు. ఈనెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఊసే లేదని అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని తెలిపారు. కూటమి ప్రభుత్వ పథకాలు వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు అక్కల రిష్వంత్‌రాయ్, పార్టీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీను, పీఏసీఎస్ త్రీమేన్‌కమిటీ ఛైర్మన్ మాదాల ఆనందరావు, నాగేంద్ర, వట్టికూటి త్రిమూర్తులు, సలాది వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టోత్తర పూజల్లో పాల్గొన్న భక్తులు

కిటకిటలాడిన వాడపల్లి ఆలయం

ఒకరోజు ఆదాయం రూ.6.44 లక్షలు

ఆత్రేయపురం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీ నెలకొంది. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు జరిపారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తజనం అన్న ప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒకరోజు ఆదాయం రూ.6,44,644 వచ్చినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. ఆలయం ఎదురుగా నిర్మిస్తున్న కోనేరు అభివృద్ధి పనులను పరిశీలించారు.

నిత్య యాత్రికుడికి సత్కారం



నిత్య యాత్రికుడు సాయినరేంద్రను సత్కరిస్తున్న దృశ్యం

ఆలమూరు, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): ఆలమూరు నుంచి సరస్వతీ పుష్కరాలకు ద్విచక్ర వాహనంపై యాత్ర చేసి మండలానికి వచ్చిన టి.సాయినరేంద్రను చొప్పెల్ల కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ కమిటీ అధ్వర్యంలో ఆదివారం సత్కరించారు. ఇప్పటి వరకు ద్విచక్ర వాహనంపై ఆయన 11 పుష్కరాలకు ఆలమూరు నుంచి ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసి వచ్చారని వక్తలన్నారు. కార్యక్రమంలో యలమంచిలి బుచ్చిరాజు, పిల్లా నారాయణమూర్తి, సుంకర మురళీ, కొత్తూరు పెదకాపు, బళ్ల బాబీ, మురకొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా దోహదం

రాయవరం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): శారీరక, మానసిక ఆరోగ్యానికి ధ్యానం దోహదపడుతుందని లొల్ల విశ్వమానవతా సంస్థ వ్యవస్థాపకుడు అల్లూరి శ్రీనివాస చౌదరి అన్నారు. ఆదివారం లొల్ల విశ్వమానవత ఆశ్రమంలో యోగా, ధ్యానం సూర్య నమస్కారాలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జంక్ ఫుడ్, సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండా లని, మంచి ఆహార అలవాట్ల వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మానవత సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



యోగాపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కానిస్టేబుల్‌గా ఎంపికైన వారికి అభినందనలు



ఆలమూరులో కానిస్టేబుల్‌గా ఎంపికైన మణికంఠను అభినందిస్తున్న సీఐ, ఎస్‌ఐ

ఆలమూరు, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): బడుగువానిలంకకు చెందిన పాలూరి విజయ్‌మణికంఠ కానిస్టేబుళ్ల సెలక్షన్స్‌లో ఎంపికవడం పట్ల పలువురు అధికారులు అభినందించారు. రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్‌ఐ జి.నరేంద్రతోపాటు పలువురు అధికారులు మణికంఠను సత్కరించి అభి నందించారు. మండలం నుంచి మణికంఠ మాత్రమే ఎంపికవడంపై బడుగువానిలంక గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

వద్దిపర్రులో...

ఆత్రేయపురం, (ఆంధ్రజ్యోతి): ఆత్రేయపురం మండలం వద్దిపర్రుకు చెందిన ఇసుకపట్ల మాధవ్ కానిస్టేబుల్ నియామక ఫలితాల్లో ఎంపికయ్యారు. ఈయన డిగ్రీ వరకు చేశారు. 2019 నుంచి పోలీస్ అవ్వాలనే లక్ష్యంతో పరీక్షలు రాయగా ఎట్టకేలకు ఆ శాఖలో ఉద్యోగం సాధించారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామానికి చెందిన పలువురు యువకులు మాధవ్‌ను సత్కరించారు.

నవోదయ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం



విద్యార్థులకు నవోదయ ప్రవేశ శిక్షణ ఇస్తున్న దృశ్యం

ఆత్రేయపురం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ర్యాలి అనూష్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నవోదయ ఉచిత ప్రవేశ పరీక్ష శిక్షణ తరగతులను మనస్తత్వవేత్త ర్యాలి మండల పరిషత్ ప్రధాన ఫౌండేషన్ పాఠశాల హెచ్‌ఎం చింతా శ్యామ్‌కుమార్ ఆదివారం ప్రారంభించారు. చిన్నారులకు శిక్షణ అందించారు. డిసెంబరు 13న ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఆగస్టు 13 వరకూ 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు ఆన్‌లైన్‌లో అప్లయి చేసుకునే అవకాశం ఉందని శ్యామ్ తెలిపారు.

'బోధనేతర పనులతో పాఠశాలలు మూతపడే పరిస్థితి'

అమలాపురం టౌన్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎక్కువ సమయం బోధనేతర పనులు చేయాల్సి వస్తుండడంతో విద్యార్థులకు న్యాయం చేయలేని పరిస్థితి ఏర్పడిందని ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు యాప్‌ల భారం తగ్గించి విద్యాబోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. కోనసీమ జిల్లా ప్రధానోపాధ్యాయుల సర్వసభ్య సమావేశం అమలాపురం వాగ్దేవి స్కూలు ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా, పరిశీలకుడిగా హాజరైన శ్రీనివాసరావు విద్యారంగ పరిస్థితులపై మాట్లాడారు. అనంతరం జిల్లాశాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాశాఖ అధ్యక్షుడిగా మోకా ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా నిమ్మకాయల గణేశ్వరరావు, కోశాధికారిగా రాయుడు ఉదయ భాస్కరరావు, గౌరవాధ్యక్షుడిగా జొన్నలగడ్డ ఎస్ఎస్ గోపాలకృష్ణలను ఎన్నుకున్నారు. రాష్ట్ర కౌన్సిలర్లుగా బొరుసు వీవీ సుబ్రహ్మణ్యం, పి.శ్రీనివాస్, యు.మాచిరాజు, జిల్లా కౌన్సిలర్లుగా పి.పల్లయ్యశర్మ (ఆర్గనైజింగ్ కార్యదర్శి), పీఎస్వీ ప్రసాదరావు (హెడ్‌క్వార్టర్ కార్యదర్శి), మహిళా ప్రతినిధులు చిట్టినీడి నిరంజని, పి.వాసంతి, మున్సిపల్ స్కూల్స్ ప్రతినిధిగా కాశి గణసత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులుగా గుబ్బల నాగసత్యనారాయణ, ఎం.వెంకట్రాజు, పి.శ్రీరామచంద్రమూర్తి, సంయుక్త కార్యదర్శులుగా బి.చిరంజీవిరావు, టీవీ రాఘవరెడ్డి, ఎం.రాజులను ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకుడిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కోశాధికారి సీవీవీ సత్యనారాయణ వ్యవహరించారు.

ఏనుగుల మహల్‌లో సబ్‌స్టేషన్ నిర్మాణానికి కృషి

ఎమ్మెల్యే బండారు



కొత్తపేట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): కొత్తపేట శివారు ఏనుగుల మహల్‌లో రూ.3 కోట్లతో సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడతామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆ గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు సబ్‌స్టేషన్ నిర్మాణం అవసరమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు విజ్ఞప్తి చేయగా ఆయన స్పందించి రూ.3 కోట్లు మంజూరు చేశారన్నారు. దీనిపై ఉత్తర్వులు విడుదలయ్యాయని తెలిపారు.



అంగరలో స్నేహితుల దినోత్సవం జరుపుకుంటున్న చిన్నారులు

ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే

కపిలేశ్వరపురం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆయా గ్రామాల్లో స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ కట్టుకుని తమ స్నేహాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని మిఠాయిలు తినిపించుకున్నారు.



పురోహితుడికి మూడు చక్రాల వాహనం అందజేస్తున్న ఈవో భవానీ

దివ్యాంగ పురోహితుడికి బైక్ అందజేత

ద్రాక్షారామ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ బీమేశ్వరాలయంలో పురోహితుడిగా పనిచేస్తున్న దివ్యాంగ పురోహితుడు పెండ్యాల వెంకట సత్యసుబ్రహ్మణ్యంకు మంత్రి సుభాష్ ఆర్థికసాయంతో సమకూర్చిన మూడు చక్రాల బైక్‌ను ఆదివారం అందచేశారు. ఆలయంలో ఆలయ సహాయ కమిషనరు అల్లు వెంకటదుర్గాభవానీ చేతుల మీదుగా పురోహితుడికి అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది, పురోహితులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



సౌండ్ సిస్టమ్ బహూకరించిన రామ్మోహన్‌ను సత్కరిస్తున్న కళాశాల సిబ్బంది

పామర్రు జూనియర్ కళాశాలకు సౌండ్ సిస్టమ్ బహూకరణ

కె.గంగవరం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని పామర్రు జూనియర్ కళాశాలకు టీడీపీ నాయకుడు చిట్టూరి రామ్మోహన్‌రావు ఆదివారం సౌండ్ సిస్టమ్ బహూకరించారు. సాంస్కృతిక కార్యక్రమాల సమయంలో విద్యార్థులకు ఉపయోగపడేలా కళాశాలకు అందజేశారు. ఈ సందర్భంగా దాతను కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బంది సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంతోష్ వర్మ

ఆర్‌ఎస్‌ఎస్ శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేద్దాం

కె.గంగవరం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): ఆర్‌ఎస్‌ఎస్ శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడానికి ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని రామచంద్రపురం ఖండ కార్యవాహక్ ఏ.హనుమంతరావు, రామచంద్రపురం ఆర్టోస్ ఎండీ అడ్డూరి సంతోష్ వర్మ కోరారు. ఆదివారం అముజూరు గ్రామంలో వారు ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలతో సమావేశం జరిపారు. విజయదశమికి నిర్వహించే శత జయంతి ఉత్సవాల నిర్వహణపై చర్చించారు. కార్యక్రమంలో మరివాడ సూర్యనారాయణ, పోలిశెట్టి వెంకట్రావు, ఏ.రమణ మూర్తి, ఏ.నారాయణమూర్తి, సలాది శేఖర్, కవులూరి వెంకట కృష్ణ, గుడాల ప్రభాకర రావు, కె.చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

గోశాలకు దాణా వితరణ

అంతర్వేది, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న గోశాలకు మోరి గ్రామానికి చెందిన బెల్లంకొండ నరసింహమూర్తి కుటుంబ సభ్యులు 350 కిలోల దాణా బస్తాలను అందించారు. దాతలకు ఆలయ సహాయ కమిషనర్ ప్రసాద్ స్వామివారి దర్శనం చేయించి ప్రసాదం అందజేశారు.

దాహం...దాహం

• గంటిలో తాగునీటికి తీవ్ర ఇక్కట్లు • పట్టించుకోని పంచాయతీ యంత్రాంగం • సమస్య పరిష్కరించాలని ప్రజల వినతి



గంటిలో 2000లో నిర్మించిన మంచినీటి ట్యాంకు

కొత్తపేట, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): కొత్తపేట మండలం గంటి గ్రామంలోని శివారు ప్రాంతాలకు తాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో తాగునీటి కష్టాలు తొలగించేందుకు వాటర్ ట్యాంకులు నిర్మించి పైపులైన్ ద్వారా శివారు ప్రాంతాలకు తాగునీరు అందించారు. అప్పుడప్పుడు నీటి ఎద్దడితో వేసవిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. వీటిని దృష్టిలో ఉంచుకుని అప్పటి ప్రజా ప్రతినిధులు తాగునీటి ఎద్దడి లేకుండా అవసరమైన చోట వాటర్ ట్యాంకు నిర్మాణాలు చేపట్టి నీటి ఇబ్బందులు లేకుండా చేశారు. కొంత కాలంగా పైపులైన్ లీకేజీలు, మరమ్మతులు వంటి పనులు చేపట్టకపోవడంతో ఐదేళ్ల నుంచి వాటర్ ట్యాంకులకు నీరందక ఆయా ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు ముందు వరుసలో ఉన్న వారు వాటర్ మోటార్లతో తాగునీటిని నిల్వ చేసుకోవడంతో శివారు ప్రాంతాలకు నీరందని పరిస్థితి ఏర్పడింది. దీంతో పెదపేట, చిన్నపేట ప్రాంతాలకు కుళాయిల ద్వారా సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారు. శివారు ప్రాంతాలకు కుళాయిల ద్వారా చిన్నదారతో నీరు వస్తుండటంతో బకెట్ తాగునీరు పట్టేందుకే ఎంతో సమయం వేచి ఉండాల్సి వస్తున్నదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి కృష్ణను వివరణ కోరగా శివారు ప్రాంతాలకు నీరు అందకపోవడానికి విద్యుత్ మోటార్లతో నీటిని లాగేస్తుండటం ఓ కారణం కాగా లీకేజీలు మరమ్మత్తులపై దృష్టిపెట్టామన్నారు. ఇందు కోసం పైపులైన్ నిర్మాణం చేపట్టిన అప్పటి ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ దృష్టికి తీసుకుని వెళ్లగా ఆమె లీకేజీలు ఏర్పడకుండా తగు సూచనలు ఇస్తానని, కొన్ని చోట్ల చెక్ వాల్వ్‌లు ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.



కుళాయి వద్ద మహిళ పడిగాపులు

దేవాలయాల అభివృద్ధికి పాలకవర్గం కృషి చేయాలి



ప్రమాణ స్వీకారం చేస్తున్న విశ్వేశ్వరస్వామి ఆలయ పాలకమండలి

మండపేట, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): దేవాలయాల అభివృద్ధికి పాలకమండళ్లు కృషి చేయాలని పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు కోరారు. ద్వారపూడిలో ఉన్న విశ్వేశ్వరస్వామి ఆలయ పాలకమండలి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం జరిగింది. కూటమి సభ్యులతో కూడిన ధర్మకర్తల పాలకమండలి ఛైర్మన్‌గా నాగులాపల్లి శ్రీలక్ష్మి, కమిటీ సభ్యులుగా వి.సుజాత, ఎ.లక్ష్మి, గిట్టా రాణి, టీ.శివప్రసాద్, వేంకటేష్, సూరవరపు వేంకటేష్, కొప్పిరెడ్డి శ్రీను, కె.మణిరాజు ఆలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. తమను నియమించిన ఎమ్మెల్యే వేగుళ్లజోగేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ, కూటమి నేతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు యరగతపు బాబ్జి, మాజీ సర్పంచ్ ఎం.వీరభద్రరావు, జెడ్.మేడపాడు సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్, ఎఎంసీ మాజీ ఛైర్మన్ చేకూరి రమేష్ తదితరులతో పాటు, నాయకులు చింతా దొరబాబు, కె.మురళీకృష్ణ, పుట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం

రాయవరం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాన్ని ప్రారంభించి రైతుల జీవితాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు వెలుగులు నింపారని మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి అన్నారు. ఆదివారం కూర్మాపురం గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా తొలి విడతగా ఆయా రైతుల ఖాతాల్లో రూ. 3174.43 కోట్లు నేరుగా జమ కానున్న నేపథ్యంలో రైతుల ఇళ్లల్లో పండుగ వాతావరణం నెలకొందన్నారు. వ్యవసాయాన్ని బలోపేతం చేయడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో ప్రభుత్వం ముందుకు తీసుకు వెళుతోందని ఆయన అన్నారు.

కొత్తపేట మహిళకు బ్రిటన్‌లో అత్యున్నత పురస్కారం

కొత్తపేట, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): కొత్తపేటలో 1960లో పుట్టిపెరిగి పెళ్లి అనంతరం బ్రిటన్‌లో స్థిరపడిన స్థానిక పొట్టి శ్రీరాములు వీధికి చెందిన అయ్యగారి అన్నపూర్ణకు ఇటీవల బ్రిటన్‌లో అత్యుత్తమ పురస్కారం లభించింది. స్థానిక ప్రాథమిక విద్య, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి అనంతరం అమలాపురంలోని ఎస్‌కేబీఆర్ కాలేజీతో పాటు ఆంధ్రా యూనివర్శిటీలో విద్యనభ్యసించారు. అనంతరం ఈ ప్రాంతానికి చెందిన తణుకు వెంకట సూర్యనారాయణను పెళ్లి చేసుకుని బ్రిటన్‌లో స్థిరపడ్డారు. ఈమె భర్త అక్కడ సర్జన్‌గా పనిచేస్తున్నారు. లండన్‌లో ఐదేళ్లలోపు పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న నేషనల్ డే నర్సరీస్ అసోషియేషన్‌కు ఎగ్జిక్యూటివ్ ఛైర్‌పర్సన్ ఆమె బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆమెకు బ్రిటన్ రాజవంశం ఇచ్చే అత్యున్నతమైన పౌర పురస్కారాల్లో కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ బ్రిటీష్ ఎంపైయిర్ (సీబీఈ) పురస్కారం ఆమెకు లభించింది. గతంలో ఈ అవార్డును ఖగోళ శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ నోబెల్ బహుమతి గ్రహీత హారాల్డ్ పింటర్ వంటి వ్యక్తులు అందుకున్న వారిలో ఉన్నారు. ఆమెకు ఈ పురస్కారాన్ని బ్రిటన్ రాజు చార్లెస్ ఏకైక సోదరి అయిన ప్రిన్సెస్ అని పూర్ణిమకు అందచేశారు. ఇంతటి పురస్కారం పొందిన అన్నపూర్ణ కొత్తపేటకు చెందిన వారు కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



బ్రిటన్‌లో అత్యుత్తమ పురస్కారం అందుకుంటున్న అన్నపూర్ణ



గ్రామంలో పర్యటిస్తున్న ఎంపీడీవో

గ్రామాల్లో వ్యాధులు ప్రబలితే మీదే బాధ్యత..

మండపేట, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులను నివారించేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖలు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాయి. సీజనల్ వ్యాధులు ప్రబలితే సంబంధిత పంచాయతీ కార్యదర్శి, డిప్యూటీ ఎంపీడీవోలు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆశాఖ రాష్ట్ర కమిషనర్ ఇటీవల ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయన ఆదేశాల మేరకు పంచాయతీ జిల్లా అధికారి పలు చర్యలు చేపట్టారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ఆయా పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఎక్కడైనా వ్యాధులు ప్రబలితే డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ఉత్తర్వుల్లో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించని కార్యదర్శులపై కఠిన చర్యలు తప్పవని పంచాయతీ జిల్లా అధికారి ఆ ఆదేశాల్లో స్పష్టం చేశారు.

రోజూ ఫాగింగ్ చేపట్టాలి

దోమల నివారణకు ఆయా గ్రామాల్లో ఫాగింగ్ జరపాలని ఆదేశించారు. ఇళ్ల నుంచి తడిపొడి చెత్తతో పాటు వీధుల్లోని వ్యర్థాలను ప్రతిరోజూ సేకరించి సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖల సిబ్బంది సమన్వయంతో పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ ఆదేశాలను తప్పకుండా పాటించాలన్నారు.

నిబంధనలు పాటించాలి

ఆయా గ్రామాల్లోని కాల్వల్లో ప్రతిరోజూ పూడిక తీయించాలని సూచించారు. బ్లీచింగ్, ఫినాయిల్ వంటివి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రక్షిత మంచినీటి పథకాల ట్యాంకుల్లో నీరు నింపేటప్పుడు రోజూ తగినంత క్లోరినేషన్ చేయించాలని సూచించారు. గ్రామీణనీటి సరఫరా, పారిశుధ్యశాఖ అధికారులతో పంచాయతీ కార్యదర్శులు ఆయా పనులను సమన్వయం చేసుకోవాలన్నారు. ట్యాంకుల నుంచి కుళాయిలకు సరఫరా చేసే పైపులైన్లకు ఎక్కడైనా లీకేజీలు ఉంటే వెంటనే సరిచేయాలని ఆదేశించారు.

పంచాయతీల్లో అవినీతిపై

అధికారుల ఆరా

• సర్పంచులు, కార్యదర్శుల్లో మొదలైన గుబులు

• అవకతవకలు రుజువైతే బాధ్యులపై కఠిన చర్యలు

మండపేట, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలోని పలు పంచాయతీల్లో ఇబ్బడిముబ్బడిగా అవినీతి రాజ్యమేలిందన్న ఆరోపణలున్నాయి. ఆయా పంచాయతీల నిధులను సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ఇష్టానుసారం ఖర్చు చేశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రావడంతో ఆయా పంచాయతీల్లో జరిగిన అవకతకవలపై విచారణ చేపట్టింది. మండపేట నియోజకవర్గపరిధిలో ఇప్పటికే ఆయా పంచాయతీల్లో రికార్డుల పరిశీలనల జరుగుతున్నట్టు తెలిసింది. స్థానిక కూటమినేతలు, పలువురు స్థానిక ప్రజా ప్రతినిధుల ఫిర్యాదుల మేరకు ఆయా పంచాయతీల్లో రికార్డుల పరిశీలన జరుగుతుండటంతో పాలకవర్గంతోపాటు ఆయా పంచాయతీ కార్యదర్శుల్లో గుబులు రేకెత్తిస్తోంది. ఇప్పటికే ఆయా పంచాయతీలపై జిల్లా అధికారులకు ఫిర్యాదులు వెళ్లటం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టారు. ఇప్పటికే మండలస్థాయి అధికారులు ఆయా పంచాయతీలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి ఎంత మేరకు అవకతవకలు జరిగాయనే దానిపై రికార్డులు తనిఖీ చేసి తమ నివేదికను జిల్లా అధికారులకు నివేదించారని తెలిసింది. మాచవరం పంచాయతీలో రూ.30లక్షల మేర అవకతవకలు జరిగాయంటూ అధికారులు తేల్చినట్టు సమాచారం. మిగిలిన ఆయా పంచాయతీల్లో కూడా విచారణ పూర్తయితే ఎంత మేరకు అవినీతి జరిగిందనే అంశాలు బయటపడనున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఆయా పంచాయతీల్లో నిధుల దుర్వినియోగం వంటి అంశాలపై 2021 నుంచి 2025 జూలై వరకు పంచాయతీ రికార్డులు పరిశీలించనున్నారు. ఆయా పంచాయతీల్లో జరిగిన అవినీతి బాగోతాలు విచారణ తర్వాత బయటపడుతుండటంతో అటు పంచాయతీ కార్యదర్శులు, ఇటు సర్పంచ్‌ల్లో గుబులు రేపుతోంది. ఈ వ్యవహారంపై విచారణ అనంతరం తమ నివేదికను జిల్లా అధికారులకు సమర్పించనున్నారు. వీటికి బాధ్యులైన పంచాయతీ కార్యదర్శులతోపాటు, పలువురు సర్పంచ్‌లపై కూడా వేటుపడి చెక్ పవర్ రద్దయ్యే అవకాశాలు ఉన్నాయని విశ్వసనీయ సమాచారం.



మట్టి అక్రమ రవాణాపై చర్యలు తీసుకోరూ...

కాట్రేనికోన, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): మండలంలో మట్టి అక్రమ రవాణాకు అడ్డూఅదుపూ లేకుండా పోయింది. పగలూ, రాత్రీ లారీలు, ట్రాక్టర్ల ద్వారా మట్టిని యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఈఅక్రమ రవాణాలో కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాక్టర్ల నుంచి మట్టి కింద పడిపోయి వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు దుమ్ము, ధూళితో నిండిపోతున్నాయి. లైసెన్సు లేకుండా నడపడం, మైనర్లు డ్రైవ్ చెయ్యడం ఆందోళన కల్గిస్తోంది. ట్రాక్టర్లకు స్పీకర్లు బిగించి, అధిక శబ్దంతో నిర్లక్ష్యంగా ట్రాక్టర్లు నడపడంతో స్థానికుల్లో ఆందోళన పెరిగింది. తాజాగా జరిగిన ఒక సంఘటనలో ట్రాక్టర్ నుంచి తొట్టె విడిపోయి రోడ్డుపై పడింది. ఇది మట్టి రవాణాదారుల నిర్లక్ష్యాన్ని చాటుతోందని అంటున్నారు. మట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వెయ్యాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.